RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 11.09.2024 | సంపుటి : 11 సంచిక : 62 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

హైకోర్టు తీర్పుతో సర్కారుకు సంక్లిష్ట పరిస్థితి

- నాటి పునరేకీకరణ పిలుపు నేడు సంపూర్ణమయ్యేనా..?
- ప్రతిపక్ష హోదా లేకుండా చేయడంపైనే ప్రభుత్వం దృష్టి
- మరో 17 మంది 'హస్తం' అందుకుంటే జరిగేది అదే..!!
- మిగిలింది 4 వారాలే.. బీఆర్ఎస్‌కూ అగ్నిపరీక్షే

అవును.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద టాస్కే వచ్చిపడింది. తెలంగాణ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సర్కారును సంక్లిష్టంలోకి నెట్టింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఏం చేయబోతున్నారో షెడ్యూల్ రూపొందించాలని శాసన సభాపతికి ధర్మాసనం అల్టిమేటం జారీచేసిన దరిమిలా రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులే జరగనున్నట్టు స్పష్టమవుతోంది. ప్రతిపక్ష పార్టీకి హోదా లేకుండా చేయడమా..? పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయడమా అన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్న ఈ పరిణామాలు నాటి కేసీఆర్ రాజకీయ పునరేకీకరణ పిలుపును నేటి కాంగ్రెస్ సంపూర్ణం చేయబోతుందని ఒకపక్క.. లేదులేదు పార్టీ మారిన ఎమ్మెల్యేల అన్ని స్థానాల్లో మళ్లీ ఉప ఎన్నికలు రానున్నాయని మరోపక్క ఊహాగానాలు ఊపందుకోవడం ఉత్కంఠ రేపుతోంది.

హైదరాబాద్ కరస్పాండెంట్ (జనంసాక్షి)

అటుచూస్తే 4 వారాలు.. ఇటుచూస్తే మరో 17 మంది ఎమ్మెల్యేల చేరిక లక్ష్యాలు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్లిష్ట పరిస్థితులే ఎదురుకాబోతున్నాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఏదొక చర్యకు ఉపక్రమిం చడం అనివార్యంగా మారింది. బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలనే లక్ష్యంతో ఇప్పటికే న్యాయస్థానాల్లో పిటిషన్లు వేయగా.. సోమవారం వెలువడిన తీర్పును పాలక, ప్రతిపక్ష పార్టీలు స్వాగతించక తప్పడం లేదు. అయితే దీన్ని తమ విజయంగా భావిస్తూ ప్రతిపక్షాలు సంబురపడుతుంటే.. బీఆర్ఎస్ఎల్పీ విలీనంపై కాంగ్రెస్ ఫోకస్ పెంచినట్టు తెలుస్తోంది. ఇప్పటికే 9మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. సీపీఐ మిత్రపక్షంతో కలిపి శాసనసభలో

కాంగ్రెస్ సర్కారు బలం 75కు చేరింది. మూడింట రెండొంతుల ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడితే బీఆర్ఎస్ఎల్పీ విలీనం ఖాయం. అందుకు మరో 17 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటే కొన్ని నెలలుగా జరుగుతున్న 'విలీన' చర్చలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టే. ఇదే జరిగితే నాటి కేసీఆర్ పిలుపు చివరకు తమకే గండికొట్టిందని భావించక తప్పదు.

'ప్రతిపక్షం' పట్టు నిలిచేనా..?

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నుంచి బీఆర్ఎస్ఎల్పీ విలీనం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవగా.. పార్లమెంట్ ఎన్నికల అనంతరం దీనికి మూహూర్తం ఉంటుందని అంతా అనుకున్నారు. అనుకున్నట్టుగానే ఒక్కొక్కరు పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఈలోపు బీఆర్ఎస్, బీజేపీ పిటిషన్లపై విచారించిన ధర్మాసనం సంచలన తీర్పునివ్వడం ఉత్కంఠగా మారింది. నాలుగు వారాల్లోపు నిర్ణయించాలని స్పీకర్‌కు ఆదేశాలివ్వడం, అప్పటికీ నిర్ణయించకపోతే సుమోటోగా తీసుకుంటామని

మిగతా 2లో..

రుణం భారం నుంచి బయటపడేందుకు..

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా 50శాతానికి పెంచండి

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50శాతానికి పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సంఘాన్ని కోరారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధి లో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంద న్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురో గతిపై ప్రభావం

మిగతా 2లో..

పదవ ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్ వినతి

- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్
- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నాం
- గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం
- రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని వినతి

అప్పులు తగ్గించుకోవాలి

- అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు
- ఉచిత ప్రయాణం చేసిన 83.42 కోట్ల మహిళలు
- ఆర్టీసీపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

సైబర్ నేరాల కట్టడికి 'సమన్వయ్'

- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉత్తమ పనితీరు
- డైరెక్టర్ శిఖా గోయల్‌కు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్ సింగ్‌కు ప్రశంసా పత్రం.. అభినందించిన సీఎం

పార్టీ ఫిరాయిస్తే పీఏసీ ఇస్తారా!

- ఆ పదవి గాంధీకి ఎలా ఇస్తారు!
- విపక్షాల విసుర్లు

హైదరాబాద్(జనంసాక్షి):

ప్రజాపద్దుల కమిటీ పీఏసీ చైర్మన్ పదవి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. పీఏసీ చైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఆయన చెప్పారు. అలాంటిది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఏ విధంగా ఇస్తారని వేముల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపకూడదనే దురుద్దేశంతోనే

మిగతా 2లో..

రాజ్యాంగబద్ధంగానే వ్యవహరించాం

నిబంధనల మేరకే గాంధీ నియామకం :కాంగ్రెస్

హైదరాబాద్(జనంసాక్షి):

పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ చైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను భారాస ఎమ్మెల్యేను అని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ చెప్పారు. భారాస నేతలతో పీఏసీ చైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం?. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు

మిగతా 2లో..

హుస్సేన్‌సాగర్‌లో

గణేశ్ నిమజ్జనం చెయ్యొద్దు

- హైకోర్టు ఆదేశాలు.. పోలీసుల అమలు
- పీవోపీ విగ్రహాలను నీటికుంటల్లోనే నిమజ్జనం చెయ్యాలి
- 2021 మార్గదర్శకాలనే పాటించాలన్న ధర్మాసనం

హైదరాబాద్(జనంసాక్షి): హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన వేడుకలపై తెలంగాణ హైకోర్టు స్పష్టత ఇచ్చింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. పీవోపీ విగ్రహాలను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని ఆదేశించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని పిటిషనర్‌ను ధర్మాసనం

మిగతా 2లో..



కులగణన పూర్తిచేసి నివేదిక సమర్పించండి

- ప్రక్రియ మూడు నెలల్లో చేపట్టాలి
- రాష్ట్రప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో కులగణన విషయం హైకోర్టుకు చేరింది. కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో బీసీసీ కుల గణన మూడు నెలల్లో చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఎర్ర సత్యనారాయణ రిట్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సత్యనారాయణ తరఫున నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ లోపు బీసీ గణన చేపట్టి నివేదిక సమర్పించాలని పేర్కొంది.

పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

సీఎం ఆదేశాలకు మొదలైన ప్రక్రియ

గ్రామంలో అధికారుల సర్వే 12లో

ఇంకా శాంతించని వైద్యులు

విధుల్లో చేరేందుకు ఆర్‌జీకర్ ప్రభుత్వ వైద్యకళాశాల డాక్టర్ల నిరాకరణ

సుప్రీం వద్దన్నా కొనసాగుతున్న నిరసనలు 7లో

టోల్ ప్లాజాల వద్ద..

గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్

- ఇక ప్రయాణించిన దూరానికే ఛార్జీ..
- శాటిలైట్ ఆధారిత టోల్‌ను నోటిపై చేసిన కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి):

శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు దిశగా మరో ముందడుగు పడింది. ఎప్పటి నుంచో ఈ విధానాన్ని తీసుకొస్తామని ప్రకటిస్తూ వస్తున్న కేంద్ర రవాణా శాఖ..తాజాగా దీన్ని నోటిఫై చేసింది. ఈ మేరకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనలను (2008) సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం.. టోల్ ప్లాజాల వద్ద కొత్తగా గ్లోబల్ నావిగేషన్

మిగతా 2లో..

భద్రాచలం.. మళ్లీ భద్రం

48 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. సోమవారం 26 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం.. మంగళవారం 48 అడుగులకు చేరింది దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. ఉదయం నీటిమట్టం 43 అడుగులకు చేరుకో వడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండగా.. మరికొన్ని గంటల్లో రెండో ప్రమాద హెచ్చరిక కూడా జారీ కానుంది.సోమవారం నుంచి ఇప్పటి వరకు గోదావరి నీటిమట్టం 20 అడుగులకు పైగా వేగంగా పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద కారణంగా గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పాటు దిగువ ప్రాంతంలో ఉన్న శబరి ఉపనది పోటెత్తడంతో ఏపీలోని పోలవరం ముంపు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శబరి, సీలేరు ఉద్ధృతంగా ప్రవహించడంతో చింతూరు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. భద్రాచలం వద్ద వేగంగా పెరుగుతున్న గోదావరిలో 11 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు దిగువకు ప్రవహిస్తోంది.

- భద్రాచలం(జనంసాక్షి):

సైబర్ నేరాల నిరోధానికి ప్రణాళిక

- ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ
- దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలకం

సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో కేంద్రహోం మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్ షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు

మిగతా 2లో..



భూమికోసం, భుక్తికోసం పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ

ఉప్పల శ్రీనివాస్ గుప్త ఘన నివాళి

హైదరాబాద్(జనంసాక్షి):భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నాగోల్ ఎక్స్ రోడ్డు వద్ద నాగోల్ డివిజన్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కృష్ణ, చుకయ్య, మహేందర్, అనంతుల రాజ రెడ్డి, సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

వినాయక అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప్పల

హైదరాబాద్(జనంసాక్షి):దేవి యూత్ అసోసియేషన్ రాంనగర్ వారి సహకా

రంతో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో రాంనగర్ టీఆర్‌టీ కాలనీ లో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ వినాయకుని ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో దయాకర్, వీరేందర్ గుప్త, కటకం శ్రీనివాస్ గుప్త, భరత్ గుప్త, సాయి రామకృష్ణ వీరేందర్ చింతల రజినీకాంత్, సంధ్య ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా 50శాతానికి పెంచండి

చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.కాగా రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించు కోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించు కునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే మిత్తీలకే ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగిం చుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

సైబర్ నేరాల కట్టడికి 'సమన్వయ్'

హైదరాబాద్(జనంసాక్షి):సైబర్ నేరాల నియంత్రణలో ఉత్తమ పనితీరును కనబరిచి జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్ వేదికగా జరిగిన ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఆ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్‌కు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్ సింగ్‌కు సీఎం గారు ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు.సైబర్ నేరాల కట్టడికి జాతీయ స్థాయిలో 'సమన్వయ్' పేరుతో అనుసంధాన వ్యవస్థను రూపొందించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషించిన పాత్రకు కేంద్రం నుంచి ప్రశంసలు దక్కడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల్లోనూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ కీలక పాత్ర పోషించాలని సీఎం గారు అభిలషించారు.

మల్లమ్మకు బాత్‌రూమ్ నివాసం నుంచి విముక్తి

ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):పరిగి మండలం చిగురాల్‌పల్లిలో ఎరోళ్ళ మల్లమ్మ అనే వృద్ధురాలి దీన గాథపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వృద్ధురాలికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటూ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వృద్ధురాలు 8ఏళ్లుగా బాత్ రూమ్‌లో నివసిస్తున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించారు. గంటల వ్యవధిలోనే స్పందించిన సీఎం రేవంత్ బాధితురాలి పరిస్థితిపై చలించిపోయి.. సాయం చేశారు. స్థానిక అధికారులు వెంటనే ఆమెను కలవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇల్లు కూడా మంజూరు చేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. పరిగి మండలం చిగురాల్‌పల్లిలో ఎరోళ్ళ మల్లమ్మ అనే వృద్ధురాలు నివసిస్తోంది. ఆమెకు ఉండేందుకు ఇల్లు లేక స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన మరుగుదొడ్డిలో నివాసం ఉంటోంది. 20 ఏళ్ల క్రితమే భర్త చనిపోగా నానా కష్టాలు పడి ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చేసింది. శిథిలావస్థలో ఉన్న ఈమె చిన్న ఇల్లు భారీ వర్షాలకు 15 ఏళ్ల క్రితమే కూలిపోయింది. ఆ తర్వాత చిన్న గుడిసెలో నివాసం ఉంది. కాల క్రమేణా అది కూలడంతో మరుగుదొడ్డినే ఇల్లుగా మార్చుకుంది మల్లమ్మ. దురదృష్టవశాత్తు అనుకోకుండా మల్లమ్మ కూతురు భర్త చనిపోయాడు. దాంతో కూతురు, ముగ్గురు పిల్లలతో కలిసి మల్లమ్మ అదే బాత్రూంలో ఉంది. కొద్దిరోజుల తర్వాత బతుకు జీవనం భారంగా మారి.. మల్లమ్మ కూతురు పొట్టకూటి కోసం పిల్లలతో పాటు హైదరాబాద్ వలస వెళ్లింది. కానీ.. 8 ఏళ్లుగా మరుగుదొడ్డిలోనే నివాసం ఉంటోంది. మల్లమ్మ వైపు ఏ ప్రభుత్వం, ఏ ప్రజాప్రతినిధి కన్నెత్తి చూడలేదు. ఇప్పుడామె ఉంటోన్న మరుగుదొడ్డి కూడా శిథిలావస్థకు చేరింది. దాంతో ప్రభుత్వం స్పందించి తన బాధను తీర్చి.. ఇల్లు మంజూరు చేయాలని మల్లమ్మ కోరింది.

16న ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 16న దిల్లీకి వెళ్లనున్నారు. అదే రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశముంది.

వారం.. వ్యవహారం

పేర్కొంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునే చర్యలు వేగవంతమవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టు వరకు వెళ్లే అవకాశం ఉండటంతో కేసు ఇప్పట్లో కొలిక్కి రాలేదని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈలోగా తమతో చాలామంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గతంలో సీఎం రేవంత్ చెప్పినట్టు.. వారందరికీ త్వరలోనే కాంగ్రెస్ తీర్థం అందించనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రతిపక్ష హోదా నిలుపుకునేందుకు ఇన్నాళ్లూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ప్రయత్నాలు విఫలయత్నం అయినట్టే..!

గాలం ఎవరికీ..?

తొమ్మిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికతో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బలం పెంచుకున్నప్పటికీ.. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆపరేషన్ ఆకర్ష్ మళ్లీ ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలు, ఆపై బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈ చేరికల పర్వం కాస్త నెమ్మదించగా.. ఇకనుంచి మరింత ముమ్మరం చేసి బీఆర్ఎస్ఎల్పీ విలీనం చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రణాళికగా ఉన్నట్టు తెలిసింది. ఇప్పటివరకు అడ్డుకుంటూ వచ్చిన బీఆర్ఎస్‌కు ఇకపై వారిని ఆపడం సవాలేనని పలువురు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పట్టు సాధించిన 'గులాబీ' ఎమ్మెల్యేలను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ ఎత్తుగడలు కొంతమేర ఫలించాయి. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి వంటి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడం ఆ పార్టీకి ప్లస్‌గా మారింది. గ్రేటర్ పరిధిలోని మరికొందరు ఎమ్మెల్యేలపైనా సీఎం రేవంత్ దృష్టిసారించినట్టు, వారంతా త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ ప్రక్రియ సంపూర్ణమైతే బీఆర్ఎస్ఎల్పీ విలీనం కూడా అనివార్యమే. లేకపోతే హైకోర్టు ఇచ్చే తీర్పుకు కట్టుబడటమా.. లేక సుప్రీం కోర్టు తలుపు తట్టడమా.. వేచిచూడాల్సిందే..!

రాజ్యాంగబద్ధంగానే వ్యవహరించాం

ఇచ్చారని అన్నారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని భారాస నేతలు కొన్ని రోజులు తిరిగారు. అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. భారాస వైఖరి మారలేదని చెప్పి.. లోక్‌సభ ఎన్నికల్లో జీరో తీర్పు ఇచ్చారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు భారాసకు లేదు. ఇప్పటికైనా భారాస నేతలు వ్యవస్థలను గౌరవించాలని శ్రీధర్‌బాబు సూచించారు. ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్‌గా నియమించినట్టు అర్థం చేసుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, రూల్ బుక్ ప్రకారమే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నామన్నారు. స్పీకర్ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోమన్నారు. స్పీకర్ విషయంలో కూడా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చేసిందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ఎవరిని నియమించిందో అందరికీ తెలుసన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిని అని గాంధీ చెప్పుకున్నారని.. తాను బీఆర్ఎస్ నాయకుడిని అని గాంధీ చెప్తుంటే కాదని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకుల మధ్య సఖ్యత లేకపోతే తాము ఏం చేస్తామన్నారు. పీఏసీ చైర్మన్‌కు ఆ పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలు ఉన్నాయో తమకేం తెలుసని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎంని కలిశా అని గాంధీ చెప్పారన్నారు. పొద్దున, మాధ్యాహ్నం తేడా లేకుండా మాట్లాడేది ఇద్దరే అని... కేటీఆర్, హరీష్ తప్ప ఆ పార్టీలో మాట్లాడే నాయకులే లేరా అని ప్రశ్నించారు. అసలు బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఆ పార్టీలో ఇద్దరు తప్పా నాయకులు ఎవరూ లేరా అని నిలదీశారు. ఎమ్మెల్యే పార్టీ మార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. 'కోర్టు పరిధిలో ఉన్న అంశాలని తాము మాట్లాడలేం కదా. కోర్టులను మేం తప్పకుండా గౌరవిస్తాం. ఏం చేయాలో హైకోర్టు చెప్పలేదు. నాలుగు వారాల్లో పక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచరి వ్యవస్థలో న్యాయ వ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుంది అనే అంశంపై చర్చ జరుగుతోంది. 10 షెడ్యూల్ ప్రకారం ఇంత టైంలో నిర్ణయం జరగాలని చెప్పలేదని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాగా.. అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నియమితులయ్యారు. ఆయనతో పాటు అంచనాల కమిటీకి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను చైర్మన్‌లుగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ నియమించారు. తెలంగాణ శాసనసభ, శాసనమండలి బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ మూడు కమిటీలకు ఎన్నికలు జరిగినట్లు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు వెల్లడించారు. ప్రతి కమిటీకి శాసనసభ నుంచి 9 మంది, శాసనమండలి నుంచి నలుగురు ఎన్నికైనట్లు పేర్కొన్నారు..

పార్టీ ఫిరాయిస్తే పీఏసీ ఇస్తారా!

పదవిని గాంధీకి కట్టబెట్టినట్లు మాజీ మంత్రి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే దీన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా కేటాయిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి వేముల నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..' పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయం. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ లోపాలు ప్రజలకు తెలియకూడదనే ప్రతిపక్షానికి పదవి ఇవ్వలేదు. ఎన్నికల విధానంలో జరగాల్సిన పీఏసీ ఏర్పాటు సెలక్షన్ ప్రాసెస్‌లో జరిగింది. మా పార్టీ నేత హరీశ్ రావు నామినేషన్ వేస్తే తిరస్కరించారు. ఆ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినా ఎన్నికలు ఎందుకు జరగలేదు. శాసనసభ సంప్రదాయాలు తుంగలో తొక్కారు. అరికెపూడి గాంధీ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచమంతా చూసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరిన వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చినప్పుడు గాంధీ ఎందుకు ఖండించలేదు. పార్టీ మారిన నేతకు పీఏసీ ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ ఛైర్మన్‌గా నియమించారు.

అప్పులు తగ్గించుకోవాలి

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెరిగిన అవసరాలు, నూతన మార్గాలను ఇందుకు ప్రతిపాదిక చేసుకోవాలని ఆయన సూచించారు. టీజీ ఆర్టీసీపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మహాలక్ష్మి పథకం మహిళలు వినియోగించుకుంటున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. మహాలక్ష్మి పథకం అద్భుతంగా ఉందని, ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో 7,292 బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తోందని ఆయన వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని, అందుకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలను ముఖ్యమంత్రికి అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ లో చూపారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్యత్ నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు తదితరాలకు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లిస్తున్న వడ్డీ రేటు ఎక్కువగా ఉందని.. వడ్డీ రేట్ల తగ్గింపు, అప్పుల రీకన్‌స్ట్రక్చన్‌పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సంస్థపై క్రమంగా రుణభారం తగ్గించాలని ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకంతో ఆక్యుపెన్సీ రేటు పెరగడంతో పాటు ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌తో సంస్థ లాభాల్లోకి వస్తోందని అధికారులు తెలిపారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నిరోధానికి ప్రణాళిక

నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు,్గ ÷నాన్నియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్థవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్

శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న ఫాస్టాగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీకి అదనంగా ఈ కొత్త విధానం అమలు కానుంది.నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌తో కూడిన ఆన్ బోర్డు యూనిట్ (ాఃజ) కలిగిన వాహనాలు టోల్ ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు.. ప్రయాణించిన దూరానికి గానూ టోల్ ఫీజు ఆటోమేటిక్‌గా చ

ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- తెలంగాణలో కులగనల కోసం ఉద్యమించాలి
- మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చింతలకుంట చెక్‌పోస్టు వద్ద న్యాయవాదులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బతుకు పోరాటమే ఒక విప్లవానికి, గడీల దొరల పెత్తందారితనానికి, వెట్టిచాకిరికి, బానిసత్వానికి, వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన సుధీర్ఘ పోరాటానికి అంకురార్పణ చేసిన ఐలమ్మ అని అన్నారు. కౌలుకు తీసుకున్న భూమిని, పంటను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నంచిన విస్నూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డిపై కొంగు నడుముకు జుట్టి కొడవలి చేత బట్టి యుద్ధాన్ని ప్రకటించారని, ఆమె పోరాటం తాడిత, పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకమయ్యింది. నిజాంకు, రజాకార్లకు, భూస్వాములకు , పటేల్, పట్వారి, దోపిడీ వ్యవస్థకు,వ్యతిరేకంగా ఎర్రజెండాను ఎగరేశారని, ఆమె పోరాటస్ఫూర్తి నిజంగా మనందరికే కాకుండా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి, 1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మలిదశ ఉద్యమాలకు, 2001 టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటునుంచి 2014 కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించే వరకు ఆమె పోరాట స్ఫూర్తి తో తెలంగాణ ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. అలాంటి మహనీయుల త్యాగాలను పునికి పుచ్చుకున్న తెలంగాణ బీసీ ఉద్యమ నాయకులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు యావత్ బీసీ సమాజం రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% వాటా కోసం ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిక్షమయ్య, గుల గారికృష్ణ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ,నిష్కాంత్ వర్మ, నరసింహ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గతేడాది మాదిరే నిమజ్జనాలు

- నిమజ్జనం చేయకుండా నిరోధించాలని పిటిషన్
- పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె ఏర్పాటు
- నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణెశిష్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణెశిష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెశిష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భం గా గతేడాది విగ్రహ తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహా, హైదరాబాద్‌లోని జల వనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణెష్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది. దీంతో హైకోర్టు సైతం ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించడం పరిపాటిగా మారింది. దానికి అనుగుణంగా బేబీ పాయింట్స్ ను ఏర్పాటు చేశామని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరణ ఇస్తోంది.

2కోట్ల విరాళం అందించిన హైదరాబాద్ రేస్‌క్లబ్

హైదరాబాద్, సెప్టెంబర్10 (జనంసాక్షి) : రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి.ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈ క్రమంలో ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు హైదరాబాద్ రేస్ క్లబ్ ముందుకొచ్చింది. తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2 కోట్లను విరాళంగా అందజేసింది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెకి రేస్ క్లబ్ డైరెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి, మరో డైరెక్టర్ నర్సింహా రెడ్డి అందజేశారు.

నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : నిజామాబాద్ జిల్లా రైతుల వరప్రదయిని నిజాంసాగర్ ప్రాజెక్టు ను మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దేవుని దయవల్ల ఈసారి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిందని కావున రైతులు సాగునీటిని వృదచేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. అలాగే ప్రాజెక్టు వద్ద వచ్చే సందర్శకులకు మౌలిక సౌకర్యాలు, బోటింగ్ సౌకర్యం కొరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి, సాలూర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, జైతాపూర్ చైర్మన్ సత్యనారాయణ, సాలురా క్యాంపు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత

- రామగుండం కమిషనరేట్ పరిధిలో 4656 గణేష్ విగ్రహాల ఏర్పాటు
- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో గణేశ్ ఉత్సవాలను, నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తూ పటిష్ట చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని పోలీసు కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405 మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4656 విగ్రహాలకు ఈ సంవత్సరం పోలీస్ వారి నిబందనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకొన్నారని అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆప్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్‌ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుంది. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్, ప్యాట్రో కార్ డేటాను పోలీస్ యాప్ తో కనెక్ట్ చేశారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుంది క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుంది అని సిపి గారు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

ఎయిమ్స్‌లోనే సీతారాం ఏచూరి

- ఆరోగ్యం విషమంగానే ఉన్నట్లు పార్టీ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్10 (జనంసాక్షి) : ఇటీవల ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో దిల్లీ ఎయిమ్స్‌లో చేరిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు పార్టీ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎయిమ్స్‌లో శ్వాసకోస ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకుంటున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యుల బృందం నిశితంగా పరిశీలిస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఆగస్టు 19న సీతారాం ఏచూరి దిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అప్పటినుంచి అక్కడే చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వైద్యుల నిర్ణయం మేరకు వెంటిలేటర్ అమర్చారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్సకు ఆయన సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ వెల్లడించింది. అయితే మళ్లీ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు పార్టీ వెల్లడించింది.

తెలంగాణ వస్తేనే రాష్ట్ర అధ్యక్షుడివి, కేంద్ర మంత్రివి అయ్యావ్

- ప్రజలకిచ్చిన హామీలు నెరవెర్చకపోతే నో ఎంట్రీ బోర్డులు
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఫైర్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) : బిఆర్ఎస్ ఔట్ డేటెడ్ పార్టీ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కరీంనగర్ నగర బిఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తెలిపారు. ఈ సంధ్భంగా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మంగళవారం రోజు 37వ డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని పార్టీకి 60 లక్షల కార్యకర్తలు ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ వస్తేనే నువ్వు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా... కేంద్ర మంత్రి అయ్యావని గుర్తుంచుకో వాలని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలిచామని, మీరు ఎన్ని సీట్లు గెలిచారన్నారు. బిఆర్ఎస్ అంటేనే బిజెపి కాంగ్రెస్ పార్టీలు వణికి పోతున్నాయని తెల్లారితే బిఆర్ఎస్ అంటే వణికిపోతూ... మీరు చేయాల్సిన కర్తవ్యాన్ని మరిచిపోతున్నారని ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉండి తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బిజెపిల నాయకులను గ్రామాల్లోకి రావద్దంటూ నో ఎంట్రీ బోర్డులు పెట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి బిఆర్ఎస్ సత్తా చాటుతామని పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ, తెలంగాణ ప్రజల అవసరాలు, మనోభావాలకు ప్రాధాన్యత నిచ్చే పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రాజకీయ స్వార్థం కోసం మా పార్టీ ప్రజల మనోభావాలతో ఆడుకోదని మాయమాటలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పెన్షన్లు పెంచకపోవడంతో గడిచిన 9 నెలల కాలంలో పింఛన్దారులు 18 వేల రూపాయల పెన్షన్ నష్టపోయారని 100% రైతుల రుణమాఫీ ఏమైందని, ఉద్యోగులకు డిఏలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందని ఉద్యోగులు... పింఛన్దారులు... ఇండ్లు లేని నిరుపేదలను... రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు. సెప్టెంబర్ మాసం సగం గడవడానికి దగ్గరకు వస్తుందని ఇప్పటికీ ఆగస్టు మాసంలో ఇవ్వాల్సిన పింఛన్ ఇవ్వలేదని ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ పాలకులు, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి , తెలంగాణ తల్లి విగ్రహం ముందు ముక్కు నేలకు రాయాలని మీ మీ పదవులకు రాజీనామా చేయాలని లేనిచో గ్రామాల్లోకి మిమ్మల్ని రానివ్వని పరిస్థితిలు ఎదురవుతాయని, కాంగ్రెస్ పాలకులు మైండ్ గేమ్ తో 9 నెలల విలువైన కాలాన్ని వృధా చేశారన్నారు. ఇప్పటికైనా అటు బిజెపి ఇటు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నేతలను తిట్టడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదా మీ పదవులకు రాజీనామా చేయాలని బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగరం మైనార్టీ అధ్యక్షులు షౌకత్, నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 29వ డివిజన్ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్, 54వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, 55 వ డివిజన్ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు గుండెల్లీ రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నయీమ్, నవీన్, సంపత్, జావీద్, నదిమ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

- ఐలమ్మ 39వ వర్ధంతి సభలో కూనంనేని

హైదరాబాద్, సెప్టెంబర్10 (జనంసాక్షి) : వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడిరచిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలను కొనసాగించాలన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మఖ్దూంభవన్‌లో ఐలమ్మ 39వ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం కుల, మతాలకు అతీతంగా ప్రజలు సాగించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లిం ఐక్యతను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్ని స్తున్నదని విమర్శించారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దొరల పాలన అంతం

- ఐలమ్మ స్ఫూర్తితో సేవ చేసేందుకే అమెరికా నుండి వచ్చాం
- ఐలమ్మ పేరున భవన నిర్మాణానికి ఎకరం స్థలం
- ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం నా అదృష్టం
- ఐలమ్మ వర్ధంతి సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దొరల పాలనను రాష్ట్ర, పాలకుర్తి ప్రజలు అంతం చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో మంగళవారం మండల కేంద్రంలో గల ఐలమ్మ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించారు. సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షతన జరిగిన ఐలమ్మ వర్ధంతి సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అమెరికా నుండి పాలకుర్తికి వచ్చామని గుర్తు చేశారు. రాబోవు తరాలకు ఐలమ్మ భూ పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. ఐలమ్మ భవన నిర్మాణానికి పాలకుర్తిలో ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పాలకుర్తి ప్రాంతానికే గర్వకారణం అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలకు ప్రభుత్వం 15 లక్షలు కేటాయించిందని తెలిపారు. దొరలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం నా అదృష్టం అన్నారు, ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి నియోజక వర్గంలోని 48 వేల ఎకరాలకు సాగునీరు అందించేం దుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. పదేళ్లలో పాలకుర్తి నియోజకవర్గం రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు అభివృద్ధిలో నిర్లక్ష్యంగా మారిందని అన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటిక దృశ్యాలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని తలపించాయని తెలిపారు. కళాకారులందరికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భరోసా ఇచ్చారు. దొరల గడీలను బద్దలు కొట్టిన ఘనత పోరాటాల గడ్డగా పాలకుర్తికి దక్కిందని గుర్తు చేశారు.

ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాకా తర్కుదాం..

ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేద్దాం!

సమాజంలో నిత్యం రాజ్య హింస, పీడన దోపిడీ వంచన భారతదేశంలో సర్వత్ర కనపడుతున్న కొనసాగుతున్న అరాచక కృత్యాలు. ఇటీవల మణిపూర్లో ఒకవర్గంపై ప్రత్యేకంగా జరిగిన దాడులు, వాటికి పరాకాష్టగా నగ్నంగా ఊరేగించిన అరాచక దృశ్యాలు, నెలల తరబడి బయటికి రాకుండా ఉంచినటువంటి దుర్మార్గ పాలన, ఆ పాలనకు వంత పాడుతూ మౌనంగా ఉండి పోయిన కేంద్ర ప్రభుత్వం, అవిశ్వాసం ప్రకటిస్తే గాని మాటరాని ప్రధానమంత్రి ఇవన్నీ దేనికి సంకేతాలు? ఒక్కసారి ఆలోచించుకోవాలి దేశ ప్రజలు.

సుమారు 17 లక్షల కోట్ల రూపాయల రుణ ఎగవేతదారులకు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ భవిష్యత్తు భారతానికి రక్షణ లేకుండా చేస్తున్నటువంటి పాలన పరోక్షంగా దోపిడీ పీడన వంచన కాక మరేమవుతుంది ? ప్రభుత్వ పెద్దలతో పాటు కార్పొరేట్ శక్తులు, పెట్టుబడి భూస్వాములు, గుండాలు, నేరస్తులు, భూ కబ్జాదారులు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర పోషిస్తూ ఉంటే కాళోజీ మాటలను అమలు చేయాలంటే ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగింపు చేయాలో ఎవరిని బోనులో నిలబెట్టాలో ప్రజా కోర్టులో శిక్షించాలో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టసభలకు ఏనాడు రానటువంటి నాయకుడు కొన్ని మాసాల పాటు జైలు శిక్ష అనుభవించి నేరారోపణతో నేరస్తుడిగా ముద్ర పడినటువంటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలకుడుగా కొనసాగుతూ ఉంటే రాష్ట్రంలోని ప్రతిపక్షాలను ప్రజాసంఘాలను ఉద్యోగ సంఘాలను ప్రతిఘటించినటువంటి అన్నివర్గాలను కూడా ఎక్కడికక్కడ అణచి వేస్తున్న విధానం చూస్తే ఇది దోపిడీ వంచన కాదా? హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తీరని ద్రోహం తలపెడుతున్న పాలక పక్షాలను ఎక్కడి దాకా తరుముదాం? ఎక్కడ పాతర వేద్దాం? ఎవరు ముందుకు వచ్చి ఈ శిక్షను అమలు చేయాలి? ఒక నేరస్థుడు రాష్ట్ర పాలకులుగా కొనసాగడానికి అనర్హుడే అయినప్పటికీ అనుమతించిన టువంటి చట్టం, ఓట్లు వేసి గెలిపించినటువంటి ప్రజలు అతని అరాచకాలకు తిరిగి రీ కాల్ చేసే పరిస్థితి లేకపోవడం వలన దుర్మార్గపాలన అనుభవిస్తున్నారు. నేరస్తుడు ఎవరైనా శిక్ష పడాల్సిందే. నేరస్తులకు చట్టసభలు ఆలవాలం కావడం ఆందోళనకరం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉమ్మడి పరిపాలన సందర్భంగా పాలకుల వివక్షత నేపథ్యంలో కాళోజీ మాట్లాడిన ఈ మాటలు కేవలం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే పరిమితం చేస్తే కాళోజీ కేవలం రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన వాడవుతాడు. తన మాటల్లో ఎక్కడా కూడా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ అనే ప్రస్తావన లేదు. అది రాష్ట్రాల సరిహద్దులకు దేశ సరిహద్దులకు కూడా ఆ మాటలను వర్తింప చేసుకోవచ్చు పాలకుల తీరును బట్టి దోపిడి, అణచివేత, పీడన, నిరంకుశత్వం వైపు వ్యక్తులు సమూహాలు నేరగాళ్లు కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు చివరికి పాల కులు ఎవరైనా పాల్పడితే వారందరికీ కూడా ఈ శిక్షను అమలు చేయవలసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన సందర్భంగా ప్రజల మధ్యన ఎలాంటి తారతమ్యాలు భేదాభి ప్రాయాలు లేవు. రాష్ట్రానికి తెలంగాణ ప్రాంతానికి ఒకవేళ ద్రోహం జరిగినది అంటే దురాలోచనతో ఉన్న నాటి ఉమ్మడి రాష్ట్ర పాలకులు ఒక కారణమైతే, అందుకు సమ్మతించి తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టినటువంటి తెలంగాణ ప్రజాప్రతినిధులు కూడా నేరస్తులే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులను తరిమి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని కలలు కంటూ కాళోజి మాటలు నిజం చేసినామని సంబరపడుతున్న పాలకవర్గం తెలంగాణ రాష్ట్ర సమితి లేదా భారత రాష్ట్ర సమితి గత తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో చెప్పవలసిన అవసరం ఉన్నది. ప్రాంతానికి చెందిన వాడే పాలకులు గా కొనసాగుతూ ఉద్యమంలో పని చేసిన వారు ప్రస్తుతం పార్టీలో కానీ మంత్రివర్గంలో కానీ లేకుండా ఎక్కడి వాళ్ళను అక్కడ తరిమివేసి ప్రశ్నించేవారు లేకుండా చేసుకొని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసినటువంటి ఆనాటి కొన్ని రాజకీయ పార్టీల నాయకులను బారాసాలో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర పాలన కొనసాగిస్తుంటే బారాసా ఉద్యమ పార్టీ ఎలా

అవుతుంది? బీఆర్ఎస్ పరిపాలన ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఉన్నప్పుడు పరిపాలకులకు వేయవలసిన శిక్ష కాళోజీ ప్రకారంగా ఏమిటో ప్రజలు ఆలోచించుకోవాలి. రాష్ట్ర సంపదను కొద్దిమంది పెట్టుబడి దారులకు మాత్రమే అప్పజెపుతున్న పాలనకు అనేక ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి. ఇచ్చిన హామీలు వాగ్దానాలు నెరవేర్చబడలేదు ప్రధానంగా రాష్ట్ర పాలనను దళితులకు అప్పగిస్తానని చేసిన హామీమరిచి వంచనకు గురి చేసిన విషయం మనందరికీ తెలిసిందే. భూస్వాములు పెట్టుబడిదారులు వ్యవసాయం చేయకుండానే గు ట్టలు అడవులు ఇండ్ల స్థలాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పేరున కోట్ల రూపాయలు కుమ్మరిస్తుంటే ఇది పేద ప్రజలను దోపిడీ చేసినట్లు కాదా? అనుత్పాదక రంగాలపైన కోటాను కోట్ల రూపాయలు వెచ్చించి ఉపాధి అవకాశాలను మెరుగు పరచక ,పేదరికాన్ని నిర్మూలించక, కాయిలా పడిన పరిశ్రమలను తెరిపించక, ఒక్క కొత్త పరిశ్రమ కూడా ప్రభుత్వ రంగంలో ప్రారంభించక కేంద్ర ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించడంలో అర్థం ఉందా? ఇది అమాయక ప్రజలను మరింత వంచనకు గురి చేయడం కాదా?

ఉద్యమ సమయంలో గుట్టలు, ప్రకృతి విధ్వంసాన్ని ఉమ్మడి రాష్ట్రంలో విమర్శించిన బారాస స్వరాష్ట్రంలో పాలకులు మంత్రులే గుట్టల విధ్వంసానికి పూనుకుంటూ ఉంటే ఇది దోపిడీ కాదా? పరిమితం చేయవలసిన మద్య పానాన్ని క్లబ్బులు పబ్బులు దా బా లను చట్టబద్ధం చేసి రాత్రి వరకు కొనసాగించేలా అనుమతించి బయటికి రాగానే డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో శిక్షిస్తున్నటువంటి ద్వంద్వ విధానం ప్రజలను అవమానించడం కాదా? 0.5 శాతం ఉన్నటువంటి సామాజిక వర్గం చేతిలో పాలన కొనసాగుతుంటే, ఐదు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చట్టసభల్లో ఊరేగుతూ ఉంటే, అన్ని రాజకీయ పార్టీల నాయకత్వం ఆధిపత్య కులాల చేతిలో ఉంటే, 60 శాతం ఉన్న బీసీ వర్గాలు మౌనంగా ఉండేలాగా బానిసలుగా తయారుచేసిన ప్రభుత్వ విధానం దోపిడీ కాకుండా మరి ఏమవుతుంది?

బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్నటువంటి ద్రోహానికి అణచివేత పీడన వంచనకు ఐక్యత లేని ప్రజానీకం ఆకర్షణ పథకాలకు బానిసలుగా మారుతూ ఉంటే, కులాల పేరుతో సమీకరించి చట్టాన్ని పాలకులు ఉల్లంఘిస్తుంటే, బీసీ వర్గాలు ఇప్పటికీ ఆయా రాజకీయ పార్టీలలో తలవంచి బానిసలు గా జెండాలు మోస్తూ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతూ ఉంటే ప్రభుత్వం దోపిడీపీడిన చేయకుండా మరేం చేస్తుంది?

బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్నటువంటి ద్రోహానికి అణచివేత పీడన వంచనకు ఐక్యత లేని ప్రజానీకం ఆకర్షణ పథకాలకు బానిసలుగా మారుతూ ఉంటే, కులాల పేరుతో సమీకరించి చట్టాన్ని పాలకులు ఉల్లంఘిస్తుంటే, బీసీ వర్గాలు ఇప్పటికీ ఆయా రాజకీయ పార్టీలలో తలవంచి బానిసలుగా జెండాలు మోస్తూ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతూ ఉంటే ప్రభుత్వం దోపిడీపీడిన చేయకుండా మరేం చేస్తుంది?

కాలోజీ మాటలను నిజం చేయాలంటే ప్రాంతం వాళ్లే దోపిడీ చేస్తే ప్రాణాలతో పాతరేద్దాం అన్న మాటలకు పాలకులకు వేయాల్సిన శిక్షను ఖరారు చేయవలసింది ప్రజలే . ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే జాగ రూకు లైన ప్రజావళి అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరిస్తే , ప్రజలు నిస్తేజంగా బానిసలుగా యాచకులుగా బతుకుతూ ఉంటే , మేధావులు మౌనంగా పాలకవర్గాల కొమ్ముకాస్తూ ఉంటే, విద్యావంతులు తమకేమీ పట్టనట్లు స్వార్థానికి ఒడిగడుతూ ఉంటే స్వరాష్ట్రంలో కూడా మనం పీడనకు గురవుతున్నాం భవిష్యత్తులో కూడా గురి కావలసినదే. రాష్ట్ర ఏర్పాటు అనేది ఒక బూటకం అది అధికారం కోసం ఆరాటపడినటువంటి నాటకం అని గ్రహించినప్పుడు మాత్రమే మన సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో దళితులు ఆదివాసీలు బహుజనులు ఆనాటి ఉద్యమ నాయకత్వాన్ని తెలంగాణలో మా వాటా ఏమిటి? అని అడిగినప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత చర్చించుకుందాం అని దాటవేసి ప్రజా సంఘాలను దారి మళ్లించి అందరి సహకారాన్ని తీసుకొని బారాస నాయకత్వంలో పాలన తెచ్చుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో కంటే స్వరాష్ట్రంలో అణచివేత నిర్బంధం సాచివేత వైఖరి విద్యారంగం ఇతర ఇతర రంగాల ప్రైవేటీకరణతో రాష్ట్రం వెనుకబడి పోతుంటే ఇదంతా దోపిడీ కాదా? శిక్ష ఎవరికి వేద్దాం? ఏ శిక్ష వేద్దాం? తెలంగాణ అనే పదాన్ని వాడడానికి ఇష్టపడని వాళ్ళు, తెలంగాణ ఉద్యమంపై దాడులు చేసిన వాళ్లు నేడు రాష్ట్ర పాలన కొనసాగిస్తున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం దోపిడి ఇంకేమైనా ఉంటుందా ? అందుకే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారా నేరం ఎక్కడున్నా శిక్ష పడాల్సిందే అనే రాజ్యాంగబద్ధ సూక్తి ప్రకారంగా మన హక్కులను కాపాడుకునే విషయంలో రాజీ లేకుండా పోరాడాలి. మన పోరాటంలో న్యాయబద్ధమైన డిమాండ్లు, నేరస్తులకు శిక్షలు , ఆకాంక్షల అమలు కోసం ఒత్తిడి చేయడానికి ప్రొఫెసర్ జయశంకర్ 2011లోనే హెచ్చరించినట్లుగా మరోసారి తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని ఉద్యమాన్ని ప్రారంభించడమే మన ముందున్న కర్తవ్యం. ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్‌కు భిన్నంగా పాలన చేస్తేనే అర్థం వుంటుంది, ప్రజావిశ్వాసాన్ని పొందుతుంది. కాబట్టి పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా పాలన కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

నాయకులు ప్రజా చైతన్య

స్ఫూర్తి ప్రదాతలుగా ఉండాలి

నాయకులంటే ప్రజా పెత్తందారులు కాదు
నాయకులంటే ప్రజా సేవకులు
విద్యా వైద్య రాజకీయాలంటే వ్యాపార లావాదేవీలు కాదు
విద్యా వైద్య రాజకీయాలంటే ప్రజాభివృద్ధి లావాదేవీలు
రాజకీయమంటే కుటిల కుయుక్తులు కాదు
రాజకీయం అంటే పాలన యంత్రాంగ యుక్తులు

అభివృద్ధి పథంలో ముందుకు సాగే చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే,ఆ సమాజంలోని ప్రజల్లో స్ఫూర్తిని నింపగల నాయకత్వ పటిమను కలిగిన సమర్ధుడైన నాయకుడు కావాలి.నాయకుడంటే ప్రజలను తన స్వార్థానికి ఉపయోగించుకుని ఎదిగే వ్యక్తి కాదు. ప్రజలు తద్వారా సమాజం అభివృద్ధి చెందడానికి తనవంతుగా చిత్తశుద్ధితో కృషిచేసి ఎదిగే వ్యక్తి. సమాజంలో పాలు నీళ్లు లాగా కలిసిపోయిన మంచి చెడులను విడదీసి వివరించి చెడును చెడుగా మంచిని మంచిగా ప్రజలకు చూపించ గల గొప్ప నైపుణ్యం ఉన్న వ్యక్తే అసలైన నాయకుడు. పదవిని అధికారంగా భావించి ప్రజలపై పెత్తనం చేసే వ్యక్తి ఎన్నటికీ ప్రజా నాయకుడు కాలేడు. పదవిని ఒక బాధ్యతగా భావించి ప్రజల అవసరాలు తెలుసుకుని సేవ చేస్తూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకునే వ్యక్తి ప్రజల హృదయాల్లో ఒక గొప్ప నాయకుడిగా ఎప్పటికీ జీవించే ఉంటాడు.



ప్రజా సమస్యల అవగాహన అవసరం:

నాయకుడు సమాజంలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహనను కలిగి ఉండాలి. అప్పుడే సమాజం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఆ నాయకుడు సమర్ధవంతంగా పరిష్కరించ గలుగుతాడు.అధికారం ఉన్నా లేకపోయినా ఎప్పుడూ ప్రజా జీవితంలోనే ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వాడే నిజమైన ప్రజానాయకుడు. ప్రజాసేవే పరమార్థంగా భావించే నాయకుడు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలు చేసే సద్విమర్శలను స్వీకరించి తనను తాను మార్చుకుంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడతాడు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలక పక్షానికి నిర్మాణాత్మక సలహాలు ఇస్తూ, సద్విమర్శలు చేస్తూ, వారి మంచి పనులను అభినందిస్తూ ఒక విశాల దృక్పథంతో ప్రజలతో మమేకమై తన సేవలను కొనసాగిస్తాడు.

గెలుపోటముల సమదృష్టి అవసరం: గెలుపోటములను సమదృష్టితో చూడగల వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రజాక్షేత్రంలో మంచి నాయకుడిగా సుదీర్ఘ కాలం పాటు మనుగుడ సాగించగలడు. గెలుపును మాత్రమే ఆహ్వానించి ఓటమికి కృంగిపోయే వ్యక్తి ప్రజాక్షేత్రంలో ఎంతకాలమో నాయకుడిగా తన మనుగడను కొనసాగించలేడు. అధికారం ఉన్నప్పుడు కంటే అధికారం పోయినప్పుడే ఒక నాయకుడి వెనుక ఉన్న నిజమైన ప్రజాబలం బయటపడుతుంది.గెలిచినా ఓడినా చేయాల్సింది మాత్రం ప్రజాసేవే అనే సత్యాన్ని తెలుసుకొని మంచి దృక్పథాన్ని అలవర్చుకున్న నాయకుడు సమాజాన్ని చైతన్యవంతం చెయ్యగలడు.

ధనకాంక్షరహిత సేవా భావం అవసరం: మన సమాజంలో విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలను సేవా రంగాలుగా గుర్తిస్తారు. వాటిలో మనం ఇప్పుడు రాజకీయ రంగాన్ని గురించి మాట్లాడితే ప్రస్తుత రాజకీయ నాయకుల్లో ఎక్కువ శాతం మంది రాజకీయ రంగాన్ని సేవ రంగంగా భావించకుండా ధనార్జనకు లాభసాటి రంగంగా ఎంచుకుని రాజకీయాలలోకి వస్తున్నారు. ఇలా సేవా రంగాలను ధనార్జనకు ఉపయోగపడే రంగాలుగా భావించటం సమాజానికి ఏమాత్రం క్షేమం కాదు. విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలలో కేవలం డబ్బు సంపాదన కొరకే వచ్చే నాయకుల సంఖ్య పెరిగితే అవినీతి పెల్లుబికి అభివృద్ధి పూర్తిగా క్షీణిస్తుంది. నాణ్యమైన సేవలు ప్రజలకు అందవు.ఎన్నికల సమయంలో గెలుపు కోసం డబ్బులు ఖర్చు పెట్టి గెలిచిన తర్వాత పదవుల ద్వారా ఆ డబ్బును ప్రజల నుండి దోచుకోవడం ఏమాత్రం సమర్ధనీయమైనది కాదు. ఓటు కోసం డబ్బులను తీసుకునే ప్రజల్లో ఇచ్చే నాయకుల్లో మార్పు రావాలి. అప్పుడే సమాజం నుండి మంచి ఆశయ సాధనాలు కలిగిన నాయకత్వం ఉద్భవిస్తుంది. మంచి ఆశయ సాధనాలు కలిగిన నాయకత్వంతోనే అభివృద్ధి చెందే చైతన్యవంతమైన సమాజం నిర్మితమవుతుంది.

అసంకుచిత విశాల దృక్పథం అవసరం: ప్రస్తుత రాజకీయాలలో నాయకులను చూస్తూ ఉంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకపక్షం ఏమి చేసినా అది మంచైనా కూడా రంధ్రాన్వేషణ చేసి తప్పుబట్టి విమర్శించాలనే దృక్పథంతోనే ఉంటున్నారు. అదేవిధంగా పాలక పక్షంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలు సద్విమర్శలు చేసినా కూడా వాటిని స్వాగతించలేక అధికారంతో వారిని జైళ్ళలో పెట్టిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మన కళ్ళ ముందే ఎన్నో జరిగాయి. ఇలాంటి సంకుచిత మనస్తత్వం కలిగిన వారు ఎప్పటికీ ప్రజా హృదయాలను గెలుపొందగల నాయకులు కాలేరు. ఆఖరికి ప్రజలు ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిపోతున్న సమయంలో కూడా...ప్రతిపక్షాలు పాలక పక్షానికి సహకరించి, ప్రతిపక్షం పాలకపక్షం ఐక్యతగా పనిచేసి ప్రజలను త్వరగా ఇబ్బందుల నుండి బయటపడేసే కార్యక్రమాలు చేయకుండా, ప్రతిపక్షాలు పాలకపక్షాన్ని విమర్శించడానికే పరిమితమైన సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాము. ఇలాంటి ధోరణి గల నాయకుల వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగమూ జరగదు. ప్రజాక్షేత్రంలో సుదీర్ఘకాలం గొప్ప నాయకులుగా రాణించాలనుకునేవారు ఇలాంటి చౌకబారు ఆలోచన విధానాలకు స్వస్తి చెప్పాలి. ప్రజా నాయకుల ఆలోచనలు చర్యలు ప్రజాక్షేమానికి అనుగుణంగా ఉండాలేగాని వ్యక్తిగత అభిప్రాయాలకు కక్షలకనుగుణంగా ఉండకూడదు.

"లక్ష్మణ కుమారుడి" అవలక్షణాలు లేకపోవడం అవసరం: ఈ సందర్భంగా మహానటుల నటనా పటిమతో 1957లో రూపొందించిన ఆనాటి సినిమాలోని ఒక హాస్య సన్నివేశం గుర్తుకువస్తుంది. ఎంతో ప్రజాదరణ పొందిన ఉత్తమ సినిమా "మాయాబజార్" లో లక్ష్మణ కుమారుడు ఎటువంటి తార్కికం లేకుండా "అభిమన్యుడు వరించాలనుకునే కన్యలందరినీ నేనే వరిస్తాను" అని అంటాడు. ఇక్కడ లక్ష్మణ కుమారుడికి స్వతహాగా ఆ కన్యలను పెళ్లి చేసుకోవాలనే తలంపులేదు. కానీ అభిమన్యుడు మీద ఉన్న ద్వేషం వలన అభిమన్యుడికి ఏది దక్కకుండా చేయాలనే ఉద్దేశంతోనే అలా అంటాడు. ప్రస్తుత మన రాజకీయ నాయకుల మాటలను,శేష్టలను చూస్తూ ఉంటే మాయాబజార్ లోని లక్ష్మణ కుమారుడి పాత్ర పలికిన మాటలే గుర్తుకొస్తున్నాయి. పాలకపక్షం చేసింది కాబట్టి అది ఎంత మంచి పనైనా చెడ్డదే, అలాగే ప్రతిపక్షం సలహా ఇచ్చింది కాబట్టి అది ఎంత మంచి సలహా అయినా కూడా చెడ్డదే అనే "మాయాబజార్ లక్ష్మణ కుమారుడి" ధోరణి మన నాయకుల్లో కనిపిస్తుంది. వ్యక్తిగత విభేదాలు, ద్వేషాలు మరచి వ్యవస్థల అభివృద్ధికి తద్వారా ప్రజా సంక్షేమానికి పాలకపక్షం ప్రతిపక్షం ఐక్యతతో పనిచేయాలి.

అవలక్షణాల పొరలను తొలగిస్తే పటిష్టమైన నాయకత్వ లక్షణాలు : ముగింపు మాటగా, నాయకులారా...మీరు కేవలం ప్రజాసేవ చేయడానికే ఈ రాజకీయ రంగానికి వస్తే, ఒకటి మాత్రం ఆలోచించండి ఎన్నికలలో మీరు విజయం సాధించిస్తే పాలకపక్షంగా ప్రజలకు సేవ చేస్తారు. ఒకవేళ ప్రజాతీర్పు మిమ్మల్ని ఓడిస్తే అప్పుడు కూడా ప్రతిపక్షంగా ప్రజలకు సేవే చేస్తారు. రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో ఒక రాజకీయ పార్టీ మిమ్మల్ని గుర్తించి వాళ్ళ పార్టీ అభ్యర్థిగా మిమ్మల్ని ప్రజలకు పరిచయం చేసిందంటే, మీలో సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు ఖచ్చితంగా ఉన్నట్లే. మీ నాయకత్వ లక్షణాలు బయటికి రావాలంటే స్వార్థం, అసూయ, అనైతిక శృంగారకాంక్ష మరియు ధనకాంక్షలను మీరు ముందుగా వీడనాడాలి.ప్రజలను మీ మాటలతో ఉత్తేజపరుస్తూ, మీ చర్యలతో ప్రేరేపిస్తూ, మీ ఆలోచనా దృక్పథంతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, ప్రజలలో స్ఫూర్తిని నింపగల గొప్ప నాయకులు మీరు. మీ సేవలు సమాజానికి ఎంతో అవసరం. మీలో ఎన్నో ఉత్తమమైన నైపుణ్యాలు అంతర్లీనంగా దాగి ఉన్నాయి. కా పురుష లక్షణాలను త్యాజించి మీలో అంతర్లీనంగా దాగి ఉన్న నిస్వార్థమైన నాయకుడ్ని బయటకు తీసి ప్రజాభివృద్ధికి, సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి మీ వంతు కృషి చేయండి, మీరు ప్రజా హృదయాల్లో గొప్ప నాయకులుగా చిరంజీవులై ఉంటారు.

నసుబోలు రాజశేఖర్
తాడేపల్లిగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా,
ఫోన్ నెంబర్స్: 9885739808,

16 నెలల మణిపూర్ దు:ఖం

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

మణిపూర్ దుఃఖంను చూడండి! దేశంలో మణిపూర్ మంటలు, హింస, హత్యాచారాలకు 16 నెలలు కావస్తున్నది. 2023 మే నుంచి మణిపూర్ లోని ఉద్రిక్తత అదుపులోకి రావడం లేదు. కేంద్రం కూడ మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో అక్కడ బీజేపీ ఓటమి పాలు కావడం తో కనీస శ్రద్ధ వహించడం లేదు. నిజానికి కుకి, మేతి సామాజిక వర్గాల మధ్య ప్రారంభం అయిన ఈ పోరు లో సీఎం బిరెన్ సింగ్ ఒక పక్షం వహించడం జరిగింది.

సమన్వయం కుదుర్చలేని సీఎం

దీనితో ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్యన సమన్వయం కుదుర్చలేక పోయింది. వాస్తవానికి సీఎం ను ఎప్పుడో తొలగించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదు అంటారు. ఉక్రెన్‌కు వెళ్లి రాడానికి పీఎం నరేంద్ర మోడీకి సమయం దొరుకుతుంది కాని దేశంలోని మణిపూర్ కు వెళ్లే సమయం దొరకలేదు. చిలికి చిలికి గాలి వాన లా ప్రారంభం అయిన హింసాత్మక సంఘటనలు ఇప్పుడు ఒకరి మీద మరొకరు తుపాకులతో దాడులు చేసుకోవడం మాత్రమే కాదు, ఇప్పుడు ఇంకా దారుణంగా పరిస్థితి, భయంకరంగా, యుద్ధంలా మారింది.

రాకెట్ లాంచర్, డ్రోన్‌లతో దాడి

రాకెట్ లాంచర్లతో, డ్రోన్ లతో దాడి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి భయంకరమైన పరిస్థితి వస్తుందని, కనీసం తెలుసుకునే ఇంటలీజెన్సీ లేదు. ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ పాలన మొత్తంగా ఫెయిల్ అయిపోయింది. కేవలం 30 లక్షల వరకు జనాభా ఉన్న మణిపూర్ లో ప్రస్తుత పరిస్థితి కి కారణం కేంద్రం, రాష్ట్రం నిర్లక్ష్య విధానమే కారణం అనక తప్పదు!ఈ నెల మొదటి వారం రోజుల్లోనే దాడుల్లో 9 మంది ఊపిరి కోల్పోయారు.

మాజీ సీఎం ఇంటి మీద దాడి

ఇంపాల్‌లోని పశ్చిమ ప్రాంతంలో మాజీ, మణిపూర్ మొదటి సీఎం మైరెన్ బంకోయిరెంగ్ ఇంటి మీద దాడిలో ఇద్దరు మరణించారు. వంద మీటర్లలో ఇండియన్ నేషనల్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండగా ఈ దాడి జరిగింది. ఇదేరోజు మరో రెండు రాకెట్ల తో అక్కడి సామాన్య లొకేషన్స్ లోనూ దాడి చేసారు.సెప్టెంబర్ అంటే ఈ నెల 7న దాడి జరిగింది, ఇందులో ఏడుగురు ఊపిరి కోల్పోయారు. గతం కన్నా పరిస్థితి మరీ భయంకరంగా తయారు అయ్యింది. మయన్మార్ బోర్డర్లలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఒకరి మీద ఒకరికి నమ్మకం లేని పరిస్థితి ఏర్పడింది. దేశంలోని ఒక రాష్ట్రంలో ఇలాంటి అదుపులో లేని పరిస్థితి ఏర్పడడం మొదటిసారి అయినప్పటికీ, ప్రతిపక్ష నాయకులను పిలిచి ఒక సమావేశం పెట్టి, అఖిలపక్షం ద్వారా సమస్యను ఏర్పాటు చేయాలి. పీఎంకు అసలు శ్రద్ధ కనబడడం లేదు. ఇంటి పరిస్థితి ని అదుపులో పెట్టి, అక్కడి రెండు వర్గాలను ఒక్కటి చేసి, వారి సమస్యను పరిష్కరించి ఇతర దేశాల పరిస్థితి గురించి మధ్యవర్తిత్వం చేయండి పీఎం మోడీ జీ! అక్కడ ఇద్దరు యువతుల ను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన సంఘటన జరిగినపుడు కూడ పీఎం మణిపూర్ కు వెళ్ళలేదు. ఎంపీ గా, విపక్ష నేతగా రాహుల్ గాంధీ పలు మార్లు మణిపూర్ వెళ్లి బాధితులను పరామర్శించి, శాంతి కోసం కృషి చేశారు. ఎడిటర్స్ గిల్డ్ తరపున కూడ మణిపూర్ కు ఒక టీమ్ వెళ్లి వచ్చింది. వాళ్ళ మీద సీఎం బిరెన్ సింగ్ కేసు పెట్టారు. ఇలా విపక్షాల నేతలు, స్వంత పార్టీ ఎమ్మెల్యే లు, నేతలు కూడ చెప్పింది వినలేదు. పీఎంవారిని పిలిచి మాట్లాడలేదు.

పీఎం జీ మణిపూర్ వెళ్ళండి

పీఎంను కలిసి పరిస్థితి ని వివరించడానికి చేసిన ప్రయత్నం విఫలం అయ్యింది. వారికి పీఎం టైం ఇవ్వలేదు అంటారు. ఇప్పుడు బఫర్ జోన్ లోకి వెళ్లే పరిస్థితి లేదు.వేల మంది ఇంకా పునరావాసం లో ఉన్నారు.వందల మంది ఊపిరి కోల్పోవడమే కాదు, ఇండ్లు, ఆస్తులు, మంటల్లో ఆహుతి అయ్యాయి. కట్టుబట్టలతో లక్షమందికి పైగా మిగిలారు. ఇప్పటికైనా కేంద్రం, పీఎం నరేంద్ర మోడీ పట్టించుకోవాలి!16 నెలలుగా ఒకరిపైన ఒకరు చేసుకుంటున్న దాడులను అపాలి. ప్రజల ఏం కోరుకుంటున్నారో వినాలి. అస్సాం రైఫిల్స్ ఉండాలని కుకీలు ప్రదర్శన లు నిర్వహించడం జరిగింది. మణిపూర్ కు మరోవైపు పూర్తి స్థాయి గవర్నర్ కూడ లేని పరిస్థితి ఉన్నది. సిఆర్పిఎఫ్ మీద దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక వర్గం నుంచి తమకు వేరే రాష్ట్రం కావాలనే డిమాండ్ కూడ వస్తున్నది. ఇరువురు మధ్యన దాడులు తప్ప మా

ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టండి..!

- పాఠశాల నిర్వహణ కోసం ప్రతినెల మూడు నుంచి 20వేల లోపు నిధుల విడుదల
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 10 (జనం సాక్షి):

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్ లో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు, వరి ధాన్యం సేకరణ కేంద్రాల్ల చెల్లింపు ల విషయంపై జిల్లా మహిళా సమైక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ఆదర్శ పాఠశాలల నిర్వహణ మెరుగుపరచాలని ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ పాఠశాలకు పంచాయతీరాజ్ శాఖ పట్టణ

పాఠశాలకు మున్సిపల్ పరిపాలన శాఖకు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పెట్టడం సమస్యగా మారిందని ఆయన అన్నారు. పాఠశాల పారిశుధ్యం పై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతినెల 3 వేల నుండి 20 వేల రూపాయల వరకు పాఠశాలల నిర్వహణ నిమిత్తం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులకు పూర్తి చెల్లింపులు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పనులు పూర్తి అయ్యి, ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డు పూర్తయిన వారికి తప్పనిసరిగా చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో 2021 రబీ నుండి 5 సీజన్లుగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను నిర్వహించిన మహిళా సంఘాలకు రావలసిన సర్వీస్ ఛార్జీలకు (కమిషన్) సంబంధించి 2 కోట్ల 47 లక్షల రూపాయలను మంజూరు కావడం జరిగిందని, వీటిని మహిళా సంఘాలకు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిడి సరోజ, డిపిఎం రామమూర్తి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలవేలుతో పాటు వివిధ మండలాల మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆరోగ్య వాహిని సేవలు భేష్

కలెక్టర్ ప్రశంస

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో నిరుపేదలకు ఆరోగ్య వాహిని ప్రాజెక్టు దవాఖాన ద్వారా అందిస్తున్న మొబైల్ వైద్య సేవలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంసించి అభినందించారు. నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆరోగ్య వాహిని మొబైల్ వాహనం ద్వారా గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను మంగళవారం కలెక్టర్

పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు మొబైల్ వ్యాన్ ద్వారా నిర్వహించడం గొప్ప విషయమని ఆమె నిర్వాహకులు చల్లా సురేష్ ను అభినందించారు. ఆరోగ్య వాహినా ద్వారా ఇంతవరకు ఎంతమందికి వైద్య పరీక్షలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఇక ముందు కూడా ఆరోగ్య వాహిని సేవలు కొనసాగించా లని, అందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని కలెక్టర్ నిర్వాహకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వాహిని జిల్లా మేనేజర్ నర్సిములు, జాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల సుగంధమ్మ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం నా సంకల్పం

ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి సెప్టెంబర్10(జనంసాక్షి):

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడమే నా సంకల్పం అని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, కామినేని హాస్పిటల్ హైదరాబాద్ సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో189,మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, రాములు, జిల్లా జడ్పి కోఆప్షన్ మెంబర్ ముజిబుర్ రహమాన్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు

శ్రీను,చంద్రయ్య,నరేష్ గౌడ్,శ్రీధర్,పొద్దుటూరు బాలస్వామి, జగదీశ్వర్, శ్రవణ్ కుమార్, వెంకటయ్య, కుమార్, మహేష్, పర్షరాములు, కిషోర్, శ్రీను, ఆంజనేయులు, రవి, మల్లేష్, కృష్ణ, బాలస్వామి, వెంకటయ్య, మల్లయ్య, యాదయ్య, బుచ్చిబాబు, శ్రీశైలం, ఏఎన్ ఎమ్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు విద్యా, భద్రతపై ప్రతి ఒక్కరు ఆలోచించాలి

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బడుగు బలహీన వర్గాల వారిని నిజాం నిరంకుశ పాలకులు ఏ విధంగా హింసించారో తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా ప్రపంచానికి తెలియజేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మలి దశ తెలంగాణ ఉద్యమానికి చాకలి ఐలమ్మ , దొడ్డి కొమరయ్య లాంటి అమరవీరులు స్ఫూర్తిని ఇచ్చారని, వారి స్ఫూర్తితోనే సబ్బండ వర్ణాలు తెలంగాణ కోసం సమ్మె చేస్తే ఢిల్లీ దిగొచ్చి తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ మహిళలు, ఆడ బిడ్డలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఇచ్చారని, అలాంటి చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తకాలలో భద్రపరుచుకుని అందరికీ అందించాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఆడపిల్లల చదువు, ఉద్యోగాలు, వారి భద్రతపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగానే ఆడపిల్లల విద్య, వైద్యంపై నూతన ప్రభుత్వం దృష్టి సారించిందని, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అందరం కలిసి ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, జిల్లా రజక సంఘం గౌరవాధ్యక్షులు నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ యాదవ్, కౌన్సిలర్లు రషీద్ ఖాన్, పాషా, తిరుమల వెంకటేష్, సయ్యద్ మోసిన్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, రాములు యాదవ్, మల్లు నరసింహారెడ్డి, అజ్మత్ అలీ, ఎల్లంగారి భరత్ కుమార్, ఎల్లంగారి పురుషోత్తం, బెజ్జుగం రాఘవేందర్, శివశంకర్, వెంకటలక్ష్మి, మల్లేష్, దుర్గేష్, పాండు, సాయి తదితరులు పాల్గొన్నారు.

దొరల పెత్తనాన్ని దిక్కరించిన బహుజన ధీరవనిత చాకలి ఐలమ్మ

చేవెళ్లలో ఘనంగా చాకలి ఐల మ్మ వర్ధంతి వేడుకలు

చేవెళ్ల,సెప్టెంబర్ 10(జనంసాక్షి)

దొరల పెత్తనాన్ని దిక్కరించిన బహుజన ధీరవనిత, ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా చాకలి ఐలమ్మ ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి విగ్రహానికి స్థానిక నాయకులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్రెడ్డి, సున్నపు వసంతం, కేసారం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి, ముడిమ్యాల వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, మద్దెల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, సిహెచ్ రాజేష్, అశోక్, బాలు, శ్రీనివాస్, గిరి, జంగయ్య, చేవెళ్ల మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ చూపిన ధైర్యం నేటి తరానికి మార్గదర్శకం

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ త్యాగం, అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె చూపిన ధైర్యం నేటి తరానికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి అవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో విశేషమైన పాత్ర పోషించారని, ఆమె చూపిన ధైర్యం, తెగువ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిస్వార్థంగా, నిస్సహాయుల పక్షాన నిలబడి జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడిన విధానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకామని అన్నారు. చాకలి ఐలమ్మ చూపించిన స్ఫూర్తి ద్వారా సమాజంలో సమానత్వాన్ని సాధించడానికి, నేటి తరానికి ఆమె త్యాగం మరియు పట్టుదల ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకొని తమ జీవితాల్లో ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వీర భద్రప్ప, ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఈఎంఐ పేరుతో కొత్త మోసం

కంగ్టి, సెప్టెంబర్ 10 (జనం సాక్షి)

కంగ్టి మండలంలోని అనుమానిత అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతూ ఫ్రీజ్‌లను ఈఎంఐలకు తక్కువ ధరలకు ఇప్పిస్తామని నమ్మబలికి నగదును వసూలు చేసి మోసం చేస్తున్నారన్నారు. అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరిపైనన్న అనుమానం వస్తే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు.

హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటిని తక్షణమే రద్దు చేయాలి

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(జనంసాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీని తక్షణమే రద్దు చేయాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్సీ, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాదులోని తన కార్యాలయంలో కలిసి ఫార్మా ఉద్యమ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫార్మా సిటీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ తరఫున మాట్లాడాలని కోరారు. గత ప్రభుత్వం ఫార్మాసిటీని తీసుకొచ్చి రైతులను మోసం చేసిన సందర్భంలో ఫార్మాసిటీకి చెందిన మేడిపల్లి నానక్ నగర్, తాడిపర్తి కురిమిద్ద రైతులు బి ఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన మల్ రెడ్డి రంగారెడ్డికి పట్టం కట్టారని రైతులు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మా రైతులను విస్మరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఫార్మా సిటీ రద్దు చెయ్యాలని, భూమి ఇయ్యని రైతుల భూముల భూసేకరణ రద్దు చెయ్యాలని, రైతులకి తమ భూములపై అన్ని హక్కులు కల్పించి, గౌరవ హై కోర్టు లో వేసిన అప్పీల్ ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త కవుల సరస్వతి, పల్లె వినయ్ కుమార్, దారా సత్యం, నేనావత్ శ్రీకాంత్, బందె రాజా శేఖర్ రెడ్డి, పంగ అనసూయమ్మ, వినోద్ రెడ్డి, కానమోని గణేష్, కల్లు కొండల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఆరెపల్లి శ్రీశైలం, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

మద్దూర్ సెప్టెంబర్10(జనంసాక్షి):

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఏ-2 పరీక్షకు ఎలా సిద్ధం అయ్యారని కలెక్టర్ అడిగారు. పాఠశాలలో కనిసం పది మంది విద్యార్థులైన 10 జిపిఏ సాధించాలని ఆమె సూచించారు. ఆ పాఠశాలలో కొనసాగుతున్న ఆర్బిఎస్కే. హెల్త్ క్యాంప్ ను చూసిన కలెక్టర్ ఎంతమంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని పలు తరగతి గదులను ఆమె పరిశీలించి విద్యార్థులు ఎలా చదువుతున్నారు? రోజూ ఉదయం ఎన్ని గంటలకి నిద్ర లేస్తారు? ఏం వ్యాయమం చేస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుండటం తో రెండు భవనాలలో విద్యార్థులు చదువుకుంటున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. పాఠశాల వంట గది, భోజనశాల కు వెళ్లి కూరగాయలు, మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. భోజన నాణ్యతను రోజు ఎవరు పరిశీలిస్తారని కలెక్టర్ అడిగారు. మంగళవారం నాటి మెనులో గుడ్డు ఉందని, కానీ విద్యార్థులకు ఎందుకు ఇవ్వడంలేదని కలెక్టర్ వంట నిర్వాహకులను నిలదీశారు. దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ వివరణ ఇస్తూ పరిస్థితులను బట్టి ఒకటి రెండుసార్లు గుడ్డు బదులు వేరే ఇస్తామని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ అలా ఎలా నిర్ణయం తీసుకుంటారో తనకు లిఖిత పూర్వకంగా జవాబు ఇవ్వాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాలలో వంటశాల, భోజన కమిటీ విద్యార్థులతో మెను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వద్ద ఉన్న కొందరు యువకులు పాఠశాల సమస్యలను కలెక్టర్కి వివరించారు. పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుందని, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుకున్నారని, కొన్ని నెలల క్రితం ఓ గుర్తు తెలియని వ్యక్తి పాఠశాల ఆవరణలోకి చొరబడి నానా హంగామా చేశాడని కలెక్టర్ కు తెలపడటంతో స్పందించిన ఆమె వాచ్ మెన్ ను అందుబాటులో ఉంచాలని, పాఠశాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆ పాఠశాలకు చెందిన మరో భవనానికి వెళ్లి అక్కడి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉంటే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. ఆ తర్వాత మద్దూరు సమీపంలో గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గత కొన్నేళ్ల క్రితం కేటాయించిన గ్రామ కంఠం భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో ఇంతవరకు గురుకుల పాఠశాలను ఎందుకు నిర్మించలేదనే విషయాన్ని సంబంధిత అధికారి అడిగి తెలుసుకుని తనకు సమాచారం ఇవ్వాలని తహసిల్దార్ మహేష్ ను ఆదేశించారు. చివరగా కలెక్టర్ అదే మార్గంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఎంపీడీవో నరసింహారెడ్డి, ఎంపీఓ, ఆర్ఐ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తా

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ రూరల్ సెప్టెంబర్10(జనంసాక్షి)

రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండలం, ఇబ్రహింబాద్ హేమ సముద్రం ను మంగళవారం రైతులతో కలిసి పరిశీలించారు. హన్వాడ మండలంలోనే ఈ చెరువు పెద్దదని దీని కింద 500 ఎకరాల ఆయకట్టు ఉందని, ఈ చెరువు ద్వారా పుల్పోనిపల్లి, తిరుమలగిరి, ఇబ్రహింబాద్ లోని పంటపొలాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎమ్మెల్యే కు తెలిపారు. మొన్నటి భారీ వర్షాలకు హేమ సముద్రం చెరువుకు చిన్న గండి పడి చెరువు లోని నీరు లోతట్టు ప్రాంతాలకు వృధాగా పోవడంతో, మీ ఆదేశానుసారం అందరం కలిసి గండి పడిన స్థలంలో మొరం చేయించామని, శాశ్వత పరిష్కారం చేయించాలని అలాగే తూము దగ్గర చిన్న చిన్న సమస్యలు లేకుండా మరమ్మతులు చేయించాలని రైతులు ఎమ్మెల్యే ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, మహేందర్, సిరాజ్ ఖాద్రీ, మల్లు నర్సింహారెడ్డి, వెంకటయ్య, మండల రైతులు గ్రామ రైతులు రామి రెడ్డి, గోపాల్ రెడ్డి, అనంత రెడ్డి, ప్యాట రెడ్డి, చెన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి కాడ అభివృద్ధిపై అధికారులతో కోస్గి కోఆర్డినేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ పనులు రోడ్డు పనులు ముమ్మారం చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ నిర్మాణ పనులు వారంలోపు ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లులపై చర్చించారు. మన ఊరు మనబడి క్రింద ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనుల బిల్లులపై, వేకెన్సీ, అర్బన్ బిల్లులపై చర్చించారు. కోస్గిలో ఆర్అండ్బి పనులపై ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే కోస్గి ఆర్అండ్బి గెస్ట్ హౌస్ కొరకు ఎస్టిమేషన్ పంపాలని ఆదేశించారు. కోస్గిలో హాస్పిటల్కు జనరేటర్ గురించి అడిగారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.హాస్పిటల్లో పోస్టుమార్టం రూమ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మల్లికార్జున్, సర్వే, ఆర్అండ్బి అధికారి రాములు, కోస్గి తాసిల్దారు బక్క శ్రీను, ఎండోమెంట్ అధికారి,మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 సెప్టెంబర్ 2024

అక్రమ గంజాయి రవాణాపై ఉక్కు పాదం

- జహీరాబాద్ టాస్క్ ఫోర్స్, పోలీస్‌ల ఆపరేషన్
- నిషేదిత 140 కిలోల ఎండు గంజాయి స్వాధీనం
- ఇద్దరు వ్యక్తులు, మహీంద్ర బొలేరో వాహనం స్వాధీనం
- రెండు సెల్ ఫోన్‌లు నాలుగ్ సిమ్ కార్డ్స్ సీజ్
- ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి ప్రతినిధి, జహిరాబాద్ సెప్టెంబర్ 10 (జనం సాక్షి)

అక్రమ గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. నిషేదిత 140 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న సందర్భంగా మంగళవారం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, తన సిబ్బంది, సిసియస్ సిబ్బందితో కలిసి చిరాగ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల ఆనంద్ ధాబా ముందు ఎన్‌హెచ్-65 రోడ్ పై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న వైట్ కలర్ మహీంద్ర బోలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారన్నారు. వాహనం ట్రాలి పై బ్లూ కలర్ పాలిథిన్ కవర్ కప్పి ఉన్న వాహనాన్ని పక్కకు పెట్టించి అందులో గల ఇద్దరు వ్యక్తులను కిందకు దించి, వివరాలు తెలుసుకొనగా ఆ ఇద్దరు వ్యక్తుల పేర్లు లఖన్, సిద్దిరామ్ అని తెలిసిందన్నారు. అట్టి బోలెరో వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ట్రాలీ క్రింది భాగంలో చెక్కలను ఏర్పాటు చేసి దాని క్రింద 140 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ ఉన్నట్లు గుర్తించి స్వాధీనపరుకోవడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం, బాల్కి కి చెందిన మల్లు గౌండ అనే నేర ప్రవృత్తి గల వ్యక్తి నిషేదిత ఎండు గంజాయి ఓడిశా రాష్ట్రం మల్కాన్ గిరి నుండి రాహుల్ అనే వ్యక్తి ద్వారా ఎండు గంజాయి సేకరించి అట్టి గంజాయి ని బాల్కి కి చెందిన లఖన్, సిద్దిరామ్, సునిల్, కిరణ్, మల్లేశ్ నాయక్‌ల ద్వారా ఎవరికి తెలియకుండా కార్లలో బోలెరో వాహనాలలో తీసుకువచ్చి మల్లుగొండకు అప్పగించడానికి తీసుకెళు న్నట్లు తెలిపారు. గంజాయి ని మహారాష్ట్రలోని ముంబై, పుణె లాతూర్ వివిద పెద్ద సిటిలలో ఎక్కువ దరకు అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నాడు అన్నారు. నిందితులు శంషాపూర్ వాడి, బల్కి తాలూకా, బీదర్ జిల్లా కర్నాటక కు చెందిన లఖన్ (29) గ్రామము బసవేశ్వర్ చౌక్ బీర్ దేవ్ గల్లీ బాల్కి, బీదర్ జిల్లా కర్నాటక కు చెందిన సిద్దిరామ్ (28) మిగతా వ్యక్తులు మల్గొండ, రాహుల్, కిరణ్, సునిల్ మల్లేశ నాయక్‌లు పరారీలో ఉన్నారు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగాత వారిని కూడా త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. సమావేశంలో జహీరాబాద్ డియస్పి కే. రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ సర్కల్ ఇన్స్పెక్టర్ యస్. శివలింగం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ ఇన్స్పెక్టర్, ఎస్ నాబ్ ఇన్స్పెక్టర్ రమేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ మల్లేష్, చిరగ్ పల్లి ఎస్ఐ కె. రాజేందర్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ శ్రీకాంత్, మాణిక్ రెడ్డి, ఏఎస్ఐ, సిసిఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ సెప్టెంబర్10(జనంసాక్షి):

సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం ఆమె నారాయణపేట జిల్లాలోని మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని ఓపీ రిజిష్టర్ ను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన రోగులతో ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు ఉన్నారని ఆరా తీశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రెండు రోజుల క్రితమే ఆస్పత్రికి కొత్తగా నలుగురు వైద్యులు నియామకం అయినట్లు ఓ వైద్యురాలు కలెక్టర్ కు తెలిపారు. ఎవరి విభాగంలో వారు రోగులకు సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల (ఇన్ పేషెంట్) గదిని చూసి రోగులతో మాట్లాడారు. అయితే ఆస్పత్రికి సంబంధించిన అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాన్ని మక్తల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారని, తిరిగి మద్దూరు ఆసుపత్రికి ఆ యంత్రాన్ని తెప్పించి ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అక్కడున్న రోగుల కలెక్టర్‌ను కోరడంతో ఆమె సానుకూలంగా స్పందించారు.

నాటు సారాను అరికడతాం

- ఇతర జిల్లాలతో పోలిస్తే డ్రగ్స్ వినియోగం మహబూబ్ నగర్ జిల్లాలో తక్కువ
- మీడియా సమావేశంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి. కమలహాసన్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎక్సైజ్ సిబ్బంది పనితీరు సంతృప్తిగా ఉందని, నాటుసారాను పూర్తిగా అరికట్టాలని , డ్రగ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి సిబ్బందికి సూచించినట్లు మీడియా సమావేశంలో తెలిపారు. మంగళ వారం ఆయన మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటు సారా, కల్తీ కల్లు సేవించడం వల్ల అనారోగ్య పాలవుతున్న కుటుంబాలు ఈ జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్నారని, వాటిని పూర్తిగా కంట్రోల్ చేయడానికి ఎక్సైజ్ యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా అడ్డుకోవడానికి కృష్ణ, నందిన్నె చెక్పోస్టులో నిఘా పెంచామని, ఇతర జిల్లాలతో పోలిస్తే మహబూబ్ నగర్ జిల్లాలో డ్రగ్స్ పూర్తిస్థాయిలో కంట్రోల్లో ఉన్నాయని ,నాటు సారా సైతం రెండు జిల్లాల్లో పూర్తిగా లేకుండా చేశారని, మిగతా రెండు జిల్లాల్లో ఈ రెండు మూడు నెలల్లో పూర్తిగా నాటు సారాను అరికట్టడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నాటు సారాను, డ్రగ్స్‌ను అరికట్టడానికి కొత్తగా జిల్లాలో పోలీసులతో కలిసి అనేక దాడులు నిర్వహించడానికి ప్రణాళికలను చేపట్టామని ఆయన తెలిపారు. హైదరాబాదులో దూల్పేట్‌లో గంజాయికి అడ్డాగా ఉన్నటువంటి ప్రాంతంలో గత నెల రోజులుగా దాడులు నిర్వహిస్తూ గంజాయిని పూర్తిగా అరికట్టామని చాలామందిని జైల్ కు పంపించామని అన్నారు. ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో నిఘా పెంచి పని చేయాలని ఎక్సైజ్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన యంత్రంగానికి సూచించారు. నాటు సారా తయారీకి వినియోగిస్తున్నటువంటి బెల్లం ఆలం, కల్తీ కళ్ళకు వినియోగిస్తున్నటువంటి అల్పాజోలం పట్టుకోవాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎస్ గాయత్రి, ఇతర అధికారులు హాజరయ్యారు.

మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో సెప్టెంబర్10 (జనంసాక్షి)

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వనపర్తి 123, గోపాల్ పెట్ 49, రేవల్లి 22 మంది కి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కొనుగోలు చేసే కొత్త బస్సులలోను మహిళా సంఘాల పాత్ర ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.మాహిళలు ఉచితంగా ప్రయాణం చేసే ఆర్టిసి సంస్థకి ప్రతి నెల 60 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.కొన్ని సాంకేతిక కారణాలవల్ల రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందలేదని ఎవరెవరికి అయితే రుణమాఫీ కాలేదో వాళ్లు స్థానిక వ్యవసాయ అధికారులతో చర్చించి వివరాలను నమోదు చేయించాలని ప్రతి ఒక్కరికి రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి ప్రభుత్వం 16,500 ఆర్థిక సహాయం అందించాలని వారికి మొదటి ప్రయారిటీ కిందా మంజూరు చేస్తామని ఆయన సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నేడు పాఠశాల, వసతి గృహాల విద్యార్థులకు యూనిఫాంలను కుట్టించి ఇచ్చే ప్రక్రియను వారికి అప్పగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని ఎవరు కూడా దళారుల నమ్మి మోసపోకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మాజీ జడ్పిటిసి వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు భాష నాయక్ సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద శ్యాం కుమార్, వినోద్ గౌడ్ ,షఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువులు సాగేదెట్ట..?

చెరువును తలపిస్తున్న ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం

హత్నూర సెప్టెంబర్ 10 (జనం సాక్షి)

మండలంలోని కొన్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం చెరువును తలపిస్తుంది.ఆవరణమంతా పల్లముగా ఉండటంతో వర్షపు నీరు నిండిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తుంది. పాఠశాలకు వెళ్ళేందుకు విద్యార్థులు జంకుతున్నారు. మోకాళ్ళ లోతు నీటిలో నడుచుకుంటూ తరగతి గదుల్లోకి హాజరయ్యేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద నీటిలో నడుస్తూ జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. పిల్లలను బడికి పంపేందుకు వారి తల్లిదండ్రులు భయపడుతున్నారు. పాలకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాటల్లో చెప్పడం తప్ప చేతల్లో శూన్యం : ప్రసాద్

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామంటూ ప్రభుత్వ పాలకులు ప్రగల్భాలు పలకడం తప్ప చేసేదేమీ లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గందగల్ల ప్రసాద్ అన్నారు.రోజురోజుకు ప్రభుత్వరంగ కళాశాల, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆయన విమర్శించారు.

బిజెపితోనే మహిళా సాధికారత

జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

బిజెపితోనే మహిళా సాధికారత సాధ్యమని మహిళలు బిజెపిలో చేరి మరింత దన్నుగా నిలవాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆన్ లైన్ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాదని అన్నారు. దాంతో మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బిజెపిలో చేరేందుకు అన్నివర్గాల ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తున్నదనీ అన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపి సభ్యత్వం పొంది దేశానికి ప్రధాని నరేంద్ర మోడీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 30శాతం బిజెపికి అండగా నిలబడ్డారనీ అన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి తీసుకు రావడం కోసం ముమ్మర సభ్యత్వం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన వాతావరణం దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదం

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 10 (జనంసాక్షి):

స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణం దేశ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తాయని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో మహిళా అభివృద్ధి సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నీరు పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై డిఆర్‌డిఓ, మెప్మా మహిళా సంఘాలకు, ఏపిఎం, డిపిఎంలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో నీరు పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత , వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యం చేయడంలో డిఆర్డిఏ ,మెప్మా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. పారిశుద్ధ్యం, పచ్చదనం ఆరోగ్యం సమపాళ్లలో అందినప్పుడే ఆరోగ్యం అంతమైన సమాజం ఏర్పడుతుందని .పౌరులు త్రాగడానికి స్వచ్ఛమైన నీరు ఉండేలా మరియు వారి పరిశుభ్రత కు చైతన్యవంతులు కావాలని ఇది వారి జీవితకాలాన్ని బాగు చేస్తుందని వివరించారు. పారిశుధ్యం అనేది కొన్ని రకాల కాలుష్యం మరియు అనారోగ్య వాతావరణాల వల్ల వచ్చే వ్యాధులను నివారించడానికి తనను తాను మరియు పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవడాన్ని సూచిస్తుందని తెలిపారు. మరుగుదొడ్డి సమస్యలు పరిష్కారం కోసం ఆర్థిక వనరులు సమకూర్చడానికి మరియు నిపుణుల సేవలు అందించడానికి చిన్న సరళమైన రుణాలు సులభంగా తిరిగి చెల్లించేలా చేయడం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిర, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ నవీన్, ఏపీ డి సరస్వతి, భూగర్భ జల శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు తేవాలి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించి నారాయణపేటకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నారాయణపేట ఎస్పై.మురారి అన్నారు. మంగళవారం నారాయణపేట మినీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.క్రీడలు మానసిక,శారీరక దారుఢ్యం పెంచడమే కాకుండా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు లభిస్తాయని తెలిపారు. 19,20 తేదీల్లో హైద్రాబాద్ ఉస్మానియాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి రమణ, కోచ్‌లు జగదీష్, హారిక, సరిత, పిడి లు రాజేశ్, శ్రీధర్, తులసి, రమణమ్మ, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేని వాళ్ళు వైద్యం చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవు

వనపర్తి బ్యూరో సెప్టెంబర్10 (జనంసాక్షి)

ఘనపూర్ మండల ఫరిధి షాపుర్ గ్రామంలో అర్హత లేకున్నా పిఎమ్‌పిగా చెలామణి అవుతున్న చందు క్లినిక్ ను వనపర్తి జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ తనిఖీ చేసి మూసి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హత లేని వ్యక్తులు వైద్యం చేసినట్లు గుర్తించినచో అలాంటి వారిపై క్రిమినల్ కేసుల పెడతామని తెలిపారు. గ్రామలలో పిఎమ్‌పి, ఆర్ఎమ్‌పిలు అర్హత మించి వైద్యం చేయరాదని హెచ్చరించినారు. ఈ తనిఖీలో మండల వైద్యాధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకోకుండా మానసిక దృఢత్వం కలిగి ఉండాలి. నేడు ప్రపంచ ఆత్మహత్యా నిరోధక దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యల సంఖ్య పెరుగుతూనే ఉందని,ఈ ఆత్మహత్యలు నివారించదగినవని, ఎలాంటి సమస్య అయినా పరిష్కరించుకుని మానసిక దృఢత్వం కలిగి ఉండాలని, ఆత్మహత్య వలన కలిగే అపారమైన బాధ, కళంకం పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కలిగించడానికి,ఈ రోజును ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. ఆత్మహత్య అనేది ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలు, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏడు లక్షల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ప్రతి ఆత్మహత్య సుదూర సామాజిక భావోద్వేగా , ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుందని, దీనివలన వారి కుటుంబాలను కాక సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని. 2024-26 ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం యొక్క త్రైవార్షిక థీమ్ ఏమనగా సంభాషణ ప్రారంభించు అనే పిలుపుతో ఆత్మహత్యపై కథనాన్ని మార్చడం. దీనివలన బహిరంగ సంభాషణల ద్వారా ఆత్మహత్యలను నివారించడానికి ఉపయోగపడు తుందన్నారు. ఈ సంభాషణను ప్రారంభించడం ద్వారా అవగాహన పెంచుకోవచ్చు, అడ్డంకులను విచ్ఛిన్నం చేయవచ్చు ఆత్మహత్య నివారణకు సమాజ మద్దతు కూడా సృష్టించవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సమస్యపై దృష్టి పెట్టడం, ఆత్మ తెలుగు తగ్గించడం, ప్రజలలో అవగాహన పెంచడం ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చని తెలియజేశారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

సిపిఐ జిల్లా నేత కే. శ్రీరామ్

వనపర్తి, సెప్టెంబర్10 (జనంసాక్షి):

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ అన్నారు. పానగల్ మండలం కేతేపల్లిలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. భూమి, భుక్తి, నిజాం నుంచి తెలంగాణ విముక్తి కోసం తుపాకీ పట్టి మడిమ తిప్పని పోరాటం చేశారన్నారు. సిపిఐ నాయకత్వంలో ప్రజా కంటకుడైన విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి పోరాడిందన్నారు. కూతురిపై అత్యాచారం జరిగిన, భర్త, కుటుంబం జైలు పాలైన తలవంచని వీర వనిత ఐలమ్మ పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆమె ధైర్యసహసాలను మహిళా లోకం పునికి పుచ్చుకోవాలన్నారు.కార్యక్రమంలో కమ్మావుల పెంటయ్య, కాకం చిన్న నారాయణ, కాకం కాశన్న, సంతోష్, రామాంజనేయులు, అంజి, కుర్వ హనుమంతు, చిన్న కుర్మయ్య, హుస్సేన్, ఎలగొడ్డు రాముడు, చాకలి వెంకటస్వామి, చాకలి శీను, కాటం వెంకటమ్మ, ఏఐటీయూసీ మండల నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పని సరి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్

సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)

అన్ని చట్టలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర ఆదేశాల మేరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

టెక్నాలజీ..సరైనా దారిలోనేనా..

మన చుట్టూ తిరుగుతుందా.. !

టెక్నాలజీ చుట్టూ మనం

తిరుగుతున్నామా..!

టెక్నాలజీ ప్రపంచం మొత్తం టెక్నాలజీ చుట్టే తిరుగుతుంది. ప్రపంచ దేశాలన్నీ కూడా ఒకదానికి ఒకటి పోటీపడి టెక్నాలజీ రంగంలో ముందంజలో ఉండడానికి పోటీ పడుతున్నాయి ఇప్పుడు మనిషి భూమి మీద నుండి అంతరిక్షం వైపు అడుగులు వేశారు, అంటే టెక్నాలజీ అంత ఘనంగా అభివృద్ధి చెందిందని అర్థం, దేశానికి ఒక మంచి గర్వకారణం, రాతియుగం నుంచి మనిషి రాకెట్ యుగం వరకి పరుగులు తీశాడు అంటే టెక్నాలజీని ఎంత ఘనంగా అర్థం చేసుకుంటున్నారు. ఒక మనిషి మర మనిషిని తయారు చేసి అంటే ఎత్తుకు ఎదిగిపోయాడు. మరి ఈ విధంగా టెక్నాలజీ అంచలంచరుగా పెరుగుతూ ఉంది కదా దీనివల్ల లాభాలు ఎన్ని ఉన్నాయి నష్టాలు ఎన్ని ఉన్నాయి.దేశం యొక్క అభివృద్ధి ఆదేశం యొక్క టెక్నాలజీ పైన ఆధారపడి ఉంటుంది.రేడియోలు టీవీలు సెల్ ఫోన్లు కంప్యూటర్లు ఒక్కటేమిటి ప్రతి ఒక్కటి టెక్నాలందుండి మన కళ్ళ ముందు నుంచి మన అరచేతిలోకి వచ్చేసింది. రేడియోలు ఉన్నప్పుడు ఎక్కడో జరిగిన విషయాలు చూడకుండా వినిపించేవి, ఆ తర్వాత టీవీలు ఎక్కడో జరిగిన విషయాలు ప్రపంచ నలుమూలల జరిగిన విషయాలను చిత్ర రూపంలో చూపిస్తూ విషయాలను తెలియపరిచేది. ఆ తర్వాత అందులోనే సినిమాలు సీరియల్ స్ వంటలు ఇక ఒకటేమిటి వంద రకాల కార్యక్రమాలతో టీవీకి ఒక క్రేజీ వచ్చేసి, ఆ తర్వాత కొంతకాలానికి సెల్ఫోన్ మీరు గమనించారా రేడియో ఉన్నప్పుడు ఊర్లో అందరూ కలిసి వినేవాళ్ళు టీవీ వచ్చాక కుటుంబం అంతా కలిసి చూస్తున్నారు సెల్ ఫోన్ వచ్చాక ఒక మనిషి మాత్రమే చూస్తున్నాడు టెక్నాలజీ ఇక ప్రపంచం అరచేతిలోకి వచ్చేసింది ఎక్కడికి వెళ్లాలన్నా ఏది కొనాలన్నా ఏ ఇన్ఫర్మేషన్ కావాలన్నా ఏ ఉద్యోగం కావాలన్నా ఒకటేమిటి ప్రతీది ఆ గూగుల్ తల్లిని అడగాల్సింది. ఇంకొంచెం ముందుకు వెళితే కంప్యూటర్స్ వచ్చేసాయి. పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు కంప్యూటర్ ముందు కూర్చొని ఏది నాలెడ్జి కావాలన్నా ఏ లాంగ్వేజ్ కావాలన్నా ఏ ఇన్ఫర్మేషన్ కావాలి అన్న నేర్చుకునే అవకాశం మన ఇంటి వద్దకే వచ్చింది. టెక్నాలజీ అనేది అంచలంచలుగా పెరుగుకుంటూ మనిషి అవసరానికి తగ్గట్టుగా అనుగుణంగా టెక్నాలజీని మార్చుకుంటూ అన్ని మన వద్దకే వచ్చే విధంగా ఆధునిక ప్రపంచం రూపు దిద్దుతుంది, పచారి సామాలు కొనుక్కోవాలి అన్న బట్టలు కొనుక్కోవాలని కరెంటు బిల్లులు కట్టాలన్న తెలియని విషయాలను తెలుసుకోవాలన్న, చేసుకోవచ్చు సినిమా టికెట్లు బుక్ చేసుకోవచ్చు కావలసిన ఫుడ్ బుక్ చేసుకోవచ్చు కావాల్సిన దగ్గరికి వెహికల్ బుక్ చేసుకోవచ్చు మనిషి లేచింది గంచి పడుకునే వరకు టెక్నాలజీ టెక్నాలజీ టెక్నాలజీ ఇది జీవితంలో ఒక భాగం అయిపోయింది ఆక్సిజన్ మనిషికి ఎంత అవసరమో టెక్నాలజీ కూడా మనిషికి అంతే అవసరం అనే విధంగా తయారయింది . ఇంత టెక్నాలజీ అభివృద్ధి చెందిందంటే దేశం ఎంత గర్వించదగ్గ విషయం కదా, ఇన్ని లాభాలు ఉన్న టెక్నాలజీని మనం ఉపయోగిస్తున్నాం, దీనివల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి ఇది నానానికి ఒకవైపు మాత్రమే.

మితిమీ రిన టెక్నాలజీని వాడటం వల్ల టెక్నాలజీ రంగంలో ఊహకందని రీతిలో చోటుచేసుకుంటున్న మార్పులు మనిషి సామాజిక, మానిసక, శారీరక ఇంకా ఆరోగ్య స్థితిగతుల పై తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతున్నాయి. టెక్నాలజీని అవసరం మేరకు వినియోగించుకుంటే పర్వాలేదు కానీ, టెక్నాలజీనే జీవితమనుకుని అస్తమానం అందులో విహరించటం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొవల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేటి ప్రత్యేక శీర్షికలో భాగంగా మితిమీరిన టెక్నాలజీ వినియోగం కారణంగా తలెత్తే దుష్ప్రభావాలను మందుంచుతున్నాం...టెక్నాలజీకి బానిసగా మారి ఒంటరిగా జీవించడానికి ఇష్టపడుతున్నారు వీరిలో సామాజిక నైపుణ్యం కొరబడుతుంది తీవ్రమైన ఒత్తిడి కారణంగా ఆరోగ్యపరమైన సమస్యలకు గురవుతున్నారు సోషల్ మీడియా వేధింపులకు గురి అవుతున్నారు కళ్లకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు మానవ సంబంధాలకు దూరమై డిప్రెషన్ లోన్ అవుతున్నారు ఎంతోమంది మోసాలకు గురవుతున్నారు డబ్బులు పోగొట్టుకుంటున్నారు. మోసగాళ్ల వలలో అమ్మాయి చిక్కుకొని ఎన్నో అగచాట్లు పడుతున్నారు మనిషి మర మనిషిలా ఆలోచించడం మొదలు పెడుతున్నాడు బంధాలకి బంధుత్వాలకి దూరమవుతున్నాడు. డబ్బుల వెనక పరిగెడుతున్నారు. ఆన్లైన్ షాపింగ్ పేరిట దుబారా ఖర్చులు పెడుతు న్నారు జల్సాలు అలవాట్లు పడుతున్నారు. టెక్నాలజీ ని ఉపయోగించి అడ్డదారులల్లో డబ్బులు సంపాదిస్తున్నారు. ఆక్సిజన్ లేకుండా ఉండగలరేమో కానీ టెక్నాలజీ లేకుండా బతకలేకపోతున్నారు. ఓ మనిషి టెక్నాలజీ పెరిగిందని ఆశ పడుతున్నావు కానీ నీ ప్రపంచాన్ని తెలియకుండానే చీకటి చేసుకుంటున్నావు అని మీకు తెలియటం లేదు.

– వీరవెల్లి శ్రీలత
ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్
నేరేడుచర్ల .

పండగల పేరుతో ఆర్భాటాలు

వినాయక చవితిని బాలగంగాధర్ తిలక్ 1893లో పబ్లిక్ ఫంక్షన్ గా తీర్చిదిద్దాడు. అప్పటి వరకు ఎవరికి వారే ఇంటిలో పూజ జరుపుకునే వారు.స్వాతంత్ర్యం సాధించాలంటే ప్రజల్లో ఐకమత్యం తీసుకురావలని ఈ పండగను పబ్లిక్ పండగగా జరిపించి ఐకమత్యం సాధించి స్వాతంత్ర్య ఉద్యమంలో అందరూ పాల్గొనేలా చేసాడు.ఊరికి ఒక్కటే మండపం,ఒక్కటే విగ్రహం.ఆనందాన్ని అందరూ కలిసి ఆస్వాదించే వారు. పత్రి పరిమితంగా వాడేవారు. పర్యావరణానికి పెద్దగా హాని జరిగేది కాదు.ఇప్పుడు పరిస్థితి భిన్నంగా తయారైంది.వీధికి 6,7 మండపాలు,ఊరికి లెక్కలేనన్ని మండపాలు వెలిసాయి. పట్టనాల్లో అయితే అపార్టుమెంట్కి ఒక మండపం పెట్టారు.దీనివలన విపరీతంగా పత్రి వాడి పర్యావరణానికి అంతులేని విధ్వంసం చేస్తున్నారు.పత్రికి వినాయకుడుకు సంబందం ఏమిటి? ఈ ఆకులుతో అతని కేం పని? ఈ ఆకులను అప్పటి ఋషులు వినాయక పూజలో ఒక ప్రక్రియగా పెట్టారు. కొన్ని వందలు వేల సంవత్సరాలు క్రితం మానవులు నదులు చెరువులు నుంచే త్రాగునీరు పొందేవారు. వినాయక చవితి సమయానికి వరదలు వచ్చి నదులు చెరువులు బురదనీటితోను, చచ్చిన జంతువులు,పక్షుల కళేబారాలుతో నీరు కలుషితమై తాగడానికి వీలుగాని విధంగా ఉండేది.ఋషులు ఈ నీటిని శుద్ధి చేయడానికి వినాయక చవితిని సృష్టించారు.ఈ పూజలో 21 రకాల మొక్కల ఆకులుతో వినాయకుణ్ని 9 రోజులు పూజించి దగ్గరలో ఉన్న చెరువులు ,నదులు,నీటి పుంతల్లో నిమజ్జనం చేయమన్నారు.ఈ 21 రకాల మొక్కలకు నీటిని శుద్ధి చేసే గుణాలు కలిగి ఉన్నావి.ఇవి మెడిషనల్ ప్లాంట్స్. ఇవి ప్రకృతి వరప్రసాదాలు. మామూలుగా ఇలాగ చెయ్యమని చెబితే జనాలు వినరు.అందుకే ఈ పూజా తంతు.ఏ సాంప్రదాయ మైన,సంస్కృతైన ఆయా కాలాల జీవన పద్ధతులకు అనుకూలంగా ఉంటాయి.కానీ ఈ రోజు ప్రజలుౌరువునీరు గాని,నదులనీరుగాని తాగటం లేదు లక్షల అపార్ట్మెంట్లు అపార్ట్మెంట్కు ఒక వినాయకుడు ఏమైపోతుంది సమాజం ఎక్కడికి వెళ్తున్నారు అందరూ పండగలోని ఆంతర్యాన్ని అర్థం చేసుకోకుండా ఎవరి ఇష్టానికి వారు అపార్ట్మెంట్కు వినాయకుని పెట్టి నానా హంగామా చేసి డీజే లతో అసభ్యకర విన్యాసాలతో ఆర్భాటాలతో డెకరేషన్లతో మాది గొప్ప అంటే మా వినాయకుడి గొప్ప అని మేము బాగా చేశామంటే మేము ఇంకా బాగా చేశామని చెప్పుకుంటూ ఎవరికివారు వారికి తెలియకుండానే ప్రకృతికి కలుషితాన్ని ఎక్కువ చేస్తున్నారు వారికి తెలియకుండానే పరోక్షంగా నీటిని కలుషితం చేస్తున్నారు ఇప్పుడు నిమ్మజ్జనం చేస్తే మంచి నీరు సైతం కలుషితమవుతుంది.కెమికల్స్ తో కూడిన రంగులతో గణపతుల్ని తయారుచేస్తున్నారు.రంగులు వద్దు మొర్రో అన్నా జనాలకు తలకెక్కడం లేదు.ఆ నాడు ఋషులు తలచింది ఈనాడు తలక్రిందలైయింది.పూర్తి విరుద్ధం. ఐకమత్యం కోసం అందరినీ ఏకం చేయడానికి పెట్టినది ఈ పూజా విధానం. ఎవరి అపార్ట్మెంట్లో వాళ్ళు చేసుకోవడం వల్ల వారి వరకే పరిమితం అవుతుంది అందరూ కలిసి ఒక చోట చేసుకోవడం వల్ల అందరూ ఒకరికొకరు పరిచయం ఏర్పడి ఐకమత్యంతో ఒక సమూహం ఏర్పడుతుంది దానివల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి ఇప్పుడు నిమజ్జనంతో పని లేదు.పత్రితో పూజింపనవసరం లేదు.పర్యావరణ విధ్వంసం అవసరం లేదు.నిర్మలమైన మనస్సుతో పూజించండి.చాలు. గణేస్ నిమజ్జనానికి పోటా పోటీగా ఊరేగింపులు,బ్యాండ్ మేళాలు, కళకారుల నృత్యాలుతో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు పెడతారు. ఆనందసాగరంలో మునిగి తేలుతారు.జనులారా! అక్కడ విజయవాడలో 5 లక్షల ప్రజలు తుఫాన్లో చిక్కుకొని కూడు గూడు గుడ్డ లేక దుఃఖసాగరంలో అలమటిస్తున్నారు లక్షల మంది నిరాశ్రయులయ్యారు ఆపన్న హస్తాలకై ఎదురుచూస్తున్నారు గణేస్ నిమజ్జన ఖర్చులు తగ్గించిఆ డబ్బులు నిరాశ్రయులైన వరద బాధితుల కోసం ఖర్చు పెట్టండి.పుణ్యం పురుషార్థం దక్కుతుంది.మానవ సేవే మాధవ సేవ అన్నారుగా.ఇక ఆలోచించకండి.చేయి చేయి కలిపి చేతనైన సహాయం చెయ్యండి.నిరాశ్రయులైన వారిని ఆదుకోండి మీ వంతుగా నలుగురికైనా సహాయపడండి ప్రకృతితోపాటు తోటి మనుషులను కాపాడండి

– రాజేశ్వరిరెడ్డి
నిజాంపేట్

ఇంకా శాంతించని వైద్యులు

కోల్‌కత్తా(జనంసాక్షి): కోల్‌కతాలోని ఆర్‌జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది.నిరసన చేస్తున్న వైద్యులు నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని సుప్రీం కోర్టు ఆదేశించినా.. ఇంకా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తేలేదంటూ వైద్యులు చెబుతున్నారు."మా డిమాండ్లు నెరవేరేంత వరకు ఈ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కతా పోలీస్ కమిషనర్, ఆరోగ్య కార్యదర్శి, హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్, వైద్య విద్య డైరెక్టర్‌లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాము. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు ఈ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయి" అని తేల్చి చెప్పారు.

ఎస్పీని కలిసిన రాయికల్ ప్రెస్‌క్లబ్ జేఏసీ

రాయికల్ సెప్టెంబర్10 (జనంసాక్షి):
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు,సైబర్ నేరాలు, వివిధ అంశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సదస్సుకు ఎస్పీ నీ హాజరు కావాలని కోరామని అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని,వినాయక నిమజ్జనం అనంతరం సదస్సు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు.క్లబ్ జేఏసీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు శంకరయ్య,శ్రీనివాస్,కార్య వర్గ సభ్యులు శ్రీనివాస్,విజయ్, సంజీవ్, రాయికల్ ప్రెస్‌క్లబ్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

మానసిక కుంగుబాటుతో ప్రమాదం

అది ఆత్మహత్యలకు దారి తీస్తుంది.
ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్

సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):
సమాజంలో విస్తృత చర్చ ద్వారా, కౌన్సిలింగ్ ద్వారా ఆత్మహత్యలు నివారించవచ్చని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కనుకుంట్ల పున్నం చందర్ అన్నారు.సిరిసిల్లలోని బీ వై నగర్ లో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ఆధ్వర్యంలో పవర్‌లూమ్స్ కార్మికులకు ఏర్పాటు చేసిన మనో వికాససదస్సులో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణకై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడతున్నాయని అన్నారు.ప్రజలలో ఆత్మహత్యలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా న్యూనతా భావం నుండి బయట పడుతారని అన్నారు. తద్వారా వ్యక్తిలోని మానసిక, ఉద్వేగ పరమైన భావనలు బయటికి వ్యక్త పరుచబ డుతాయని అత్మహత్య ఆలోచనలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో గానీ, మిత్రబృందంతో గానీ పంచుకుంటే మనస్సు తేలికై ఆ ఆలోచనల నుండి బయటపడే అవకాశం వుంటుందని పేర్కొన్నారు. సమాజంలో విస్తృత చర్చ ద్వారా, కౌన్సిలింగ్ ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చని అన్నారు. మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ గత ఆత్మహత్యల నివారణ కోసం నేతన్నల్లో విస్తృత అవగాహన కౌన్సిలింగ్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.సామాజిక కార్య కర్తలు లత, ఉమ,అన్నపూర్ణ,శ్రీమతి లు కార్మికులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగొద్దు
- ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష

బోధన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. అంతకుముందు పోలీస్ కమిషనరేట్ లో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్, సీ.పీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లతో కలిసి సంబంధిత అధికారులతో వినాయనక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిజామాబాద్ తో పాటు బోధన్, ఆర్మూర్ పట్టణాలలో సైతం నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీ.పీ కల్మేశ్వర్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా మరో 20 శాతం వంకు వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామన్నారు జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఈ మేరకు నందిపేట మండలం ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బాసర బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వన్‌వే విధానాన్ని అమలు చేయడం జరుగుతుం దన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

ఫిరాయింపులకు నిర్వచనం భారాసానే..

- ఈ అంశంపై మాట్లాడే అర్హత కేటీఆర్, హరీశ్‌లకు లేదు
- హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.. స్పీకర్ నిర్ణయమే కీలకం
- పజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్, హరీష్ రావు, భారస నేతలకు లేదని కొరివి వేణుగోపాల్ ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరోపించారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ... బారాస తెలంగాణ లో రాజకీయాలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. కోర్టు తీర్పును అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఈ సంస్కృతి కేసీఆర్ నుండే వచ్చిందని అందుకే ఈ విషయం పై కేసీఆర్, కేటీఆర్, భారస నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. అవసరమైతే డివిజన్ బెంచ్, కాకుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందన్నారు. గతంలో కాంగ్రెస్, సీపీఐ, వైసీపీ, టీడీపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుందని అవన్నీ దాచిపెట్టి తగుదునమ్మా... అని నేడు నీతులు వల్లిస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో పార్టీ పెద్దలతోనూ, న్యాయ నిపుణులతోనూ చర్చించి దీనిపై తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏదో సాధించామనుకుని సంతోషపడుతూ గోతికాడి గుంటనక్కలా లొట్టలు వేస్తూ... ప్రకటనలు చేస్తున్నారని రాజకీయాలను భ్రష్టు పట్టించిన తీరును ఖండించారు. హై కోర్టు తీర్పు పట్ల ఏదో సాధించామని సంబరాలు చేసుకోవడం కాదని భారస హయాంలో మీరు తోడుకున్న బొందలో మీరే పడ్డారని దుయ్యపట్టారు. అయితే పార్టీ ఫిరాయింపులపై హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని రాజకీయ పార్టీలకు అతీతంగా, రాజ్యాంగ బద్దంగా స్పీకర్ వ్యవహరించవలసిన అవసరం ఉన్నదని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయినపల్లి చంద్రయ్య, బాపూరెడ్డి, నల్లాల శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా అభ్యంతరాల పరిశీలన

భూసేకరణపై అధికారులను ఆదేశించిన
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం,జనంసాక్షి: భూసేకరణపై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాల పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలం లోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. సింగరేణి కోసం ఆర్జి1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269 ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మందని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అంతర్గం తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ

సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి వీరవనిత చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ అన్నారు. సిరిసిల్లలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో సిరిసిల్ల రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమెముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో జన్మించిన చాకలి ఐలమ్మ నాటి రజాకారుల దౌర్జన్యాలకు ఎదురు తిరిగి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎంతో మందిలో చైతన్యం కలిగించారన్నారు. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, అనేక పోరాటాలు చేసిందన్నారు, తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ జిల్లా అధ్యక్షులు ఆగయ్య పట్టణ అధ్యక్షులు చక్రపాణి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ దేవదాస్, సత్యనారాయణ, మురళి, సందీప్, శ్రీనివాస్, శ్రీనివాస్, దేవదాస్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్‌సాగర్‌లో గణేశ్ నిమజ్జనం చెయ్యొద్దు

ప్రశ్నించింది.ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణెశిష్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణెశిష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

పని భద్రత కల్పించాలి

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించి, పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ,సెంట్రలైజ్ కిచెన్ విరమించుకోవాలని. నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాల యం ముందు కామారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగినది.రాష్ట్ర

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 సెప్టెంబర్ 2024
తెలంగాణ

భద్రాద్రిలో గోదావరి "ఉగ్ర" రూపం..

- రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి..
- గణపతి నిమజ్జనానికి ఆంక్షలు విధించిన పోలీసులు..
- ఏజెన్సీలో పలుచోట్ల నిలిచిపోయిన రాకపోకలు..

భద్రాచలం సెప్టెంబర్ 10 (జనం సాక్షి): భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. చతిస్గడ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో ఇంద్రావతి నుంచి భారీగా సమ్మక్క సారక్క బ్యారేజ్ వద్దకు వరద నీరు చేరడంతో.. 1043280 క్యూసెక్కు వరద నీరు విడుదల చేశారు. దానికి తోడు తాళి పేరు వద్ద గేట్లు ఎత్తడంతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం ఉదయం 7.32 గంటలకు గోదావరి 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించగా, సాయంత్రం 5 గంటలకు 48. 2 అడుగులకు పెరగడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువనుండి పెద్ద ఎత్తున వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో గోదావరి ఇంకా పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఇలా ఉండగా భద్రాచలం ఏజెన్సీ లోని పలు ప్రాంతాలలో రహదారి

పైకి గోదావరి ప్రవహించడంతో రవాణా కు అంతరాయం ఏర్పడింది. గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తునడంతో పట్టణ పోలీసులు ఆంక్షలు విధించారు. సందర్శికులు, భక్తులు గోదావరి నది సందర్శన నిలిపివేస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల సహకరించి గోదావరి వరద

సందర్శనకు రావద్దు అని పట్టణ పోలీసులు కోరారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహి స్తున్నడంతో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు జిల్లా కలెక్టర్ జితిష్ వి. పటేల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్ తో సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన ముంపు ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.

నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటాం

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి..

కోదాడ,సెప్టెంబర్10, జనంసాక్షి: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని,ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.మంగళవారం అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా వరదలకు దెబ్బతిన్న పంట పొలాలను ఆమె పరిశీలించారు.రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని తెలుసుకున్నారు.మరికొద్ది నెలల్లో చేతికొచ్చే పంట కోల్పోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తప్పనిసరిగా పరిహారం చెల్లించి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి,టౌన్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు,మండల సీనియర్ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,మండల ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్,మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ ధరావత్ రామ,వెంపటి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్య రవి,నాయకులు ఈదుల కృష్ణయ్య,మండల నాయకులు గింజుపల్లి రమేష్,భూక్య బాబురావు,సైదులు,గొట్టేముక్కుల బాబురావు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నేరు వంతెనలపై 24x7 ట్రాఫిక్ విధులు

ఖమ్మం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) మున్నేరు వంతెనలపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 24X7 పర్యవేక్షిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఖమ్మం నగరంలో కొని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బెరింగ్ పక్కకు జరగడంతో మరమ్మత్తుల కోసం వంతెనపై రాకపోకలు నిలిపివేశారని, ఈ నేపథ్యంలో మిగిలిన రెండు వంతెనలపై పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించాలనే ఉద్దేశ్యంతో కాల్వవడ్డు మున్నేరు వంతెన, కరుణగురి వంతెనపై ట్రాఫిక్ విధుల కోసం 26 మంది అదనపు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కేటాయించారని తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు కాల్వవడ్డు మున్నేరు కరుణగురి వంతెనలపై ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండా షిఫ్ట్ డ్యూటీలతో 24X7 వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సౌకర్యాలు కల్పిస్తాం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్లగొండ బ్యూరో,సెప్టెంబర్10,(జనంసాక్షి): జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలుతో కూడిన ఏర్పాట్ల ను చేస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చెప్పారు.మంగళవారం అయన జిల్లా కేంద్ర లైబ్రరీని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రూప్స్,ఇతర పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడారు.లైబ్రరీలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని,ఏమైనా సమస్యలు ఉన్నాయా, అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉందని, అలాగే టాయిలెట్లను సరిగా శుభ్రం చేయటం లేదని,వర్షం వచ్చి నప్పుడు వర్షపు నీరు లైబ్రరీ ఆవరణలోకి వస్తున్నదని మొరం వేయించాలని,అలాగే లైబ్రరీ సమయాన్ని రాత్రి10 గంటల వరకు పొడిగించాలని,ర్యాక్ లు కావాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.ఇంతకు స్పందించిన జిల్లా కలెక్టర్ రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని,అలాగే టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా పారిశుధ్య సిబ్బందిని తక్షణమే నియమించాలని లైబ్రేరీయన్ నాగయ్యను ఆదేశించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు చదువుకునేందుకు వీలుగా లైబ్రరీని మహిళా అభ్యర్థులకు రాత్రి 9 వరకు,పురుష అభ్యర్థులకు10 గంటల వరకు పొడిగించాలని ఆదేశించారు. అంతేకాకుండా లైబ్రరీకి తక్షణమే 20 ర్యాక్ లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.వర్షపు నీరు రాకుండా మొరం వేసేందుకు అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహిళ, పురుష అభ్యర్థుల విభాగాలలో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరూ రాష్ట్రస్థాయి పోటీని ఎదుర్కొనే విధంగా తయారు కావాలని, పరీక్షలో ఒక్క మార్కు తగ్గిన ర్యాంకు తగ్గిపోతుందని చెప్పారు. చదవడంతో పాటు చదివినదంతా ప్రాక్టీస్ చేయాలని,అంతేకాక

పూర్తి శక్తి ఉన్నంత మేరకు చదవాలని, ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివితే తప్పనిసరిగా విజయం సాధిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలను ఎదుర్కొని విజయవంతంగా రాసి ఉద్యోగం సాధించేందుకు అవసరమయ్యే మెలకువలను ఆయన అభ్యర్థులకు తెలియజేశారు. పోటీ పరీక్షల్లో షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడి చదవడం ఒకటే చేయాలని అన్నారు.సాధించాలనుకున్న దానిపైనే దృష్టి సారించాలని,ఇతర విషయాలపై దృష్టి పెట్టకుండా, చదువు పైన ఏకాగ్రత పెడితే ఆ విధంగా మైండ్ ను ట్రైనింగ్ ఇవ్వాలని తెలిపారు.కాగా కొంతమంది అభ్యర్థులు లైబ్రరీ సెక్రటరీ,సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,సిబ్బంది దురుసు ప్రవర్తనను మానుకోవాలని,మరోసారి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైటింగ్ ప్యాడ్స్ కావాలన్న అభ్యర్థుల కోరిక మేరకు మహిళలకు50,పురుషులకు 50 మొత్తం100 రైటింగ్ ప్యాడ్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సీసీ ని ఆదేశించారు..లైబ్రరీకి వచ్చే పాఠకులతో పాటు,పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు లైబ్రరీని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునేలా చూడాల అన్నారు.

యువత విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- డ్రగ్స్ అలవాటు చేసే ప్రయత్నం చేసే వారి నుండి దూరంగా ఉండాలి
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది
- డ్రగ్స్ వినియోగించిన రవాణా చేసిన శిక్షలు తప్పవు
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): యువత వ్యసనాలకు బానిసలు కావద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్పీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు డ్రగ్స్ నిర్మూలనలో యువత ప్రాధాన్యతను గురించి వివరించారు.యువత, విద్యార్థులు దేశ సంపద అని, దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందన్నారు.విద్యార్థులు యువతలో మార్పు రావాలని, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని, విద్యాసంస్థల్లో ఈ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేయాలని, అధికారులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ వల్ల సమాజంలో జరిగే అనర్థాలు, నేరాలు, దాడులు లాంటివి నిర్మూలించడంలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని కోరారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ కు అలవాటు చేసి నేరాలు చేయడానికి ప్రోత్సహిస్తారని అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరగాళ్లు ఉచితాలు ఆశలు చూపి ఆర్థికంగా నష్టపరుస్తారని, ఓటిపిలు, పిన్ నంబర్స్ చెపితే బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు పోతాయని అన్నారు.అపరిచిత వ్యక్తులు ఫోన్ లో సంప్రదిస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పోలీసు కళాబృందం వారు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి, టౌన్ సీఐ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు,గుండా రమేష్, ఎస్ఐలు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమం

ఖమ్మం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) మున్నేరు వరద భాదితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం – నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల కిట్లు లను పంపిణీకి సిద్ధం చేశారు. వాటి యొక్క వివరాలను కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో మీ వంతు సాయం అందిస్తున్నందుకు లయన్స్ క్లబ్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2కోట్లు అందజేసిన ఖమ్మంఎంపీ

హైదరాబాద్ రేస్ క్లబ్ తరపున మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో కలిసి సీఎంకు చెక్కు అందజేత

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి): ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లగా.. వారిని ఆదుకునేందుకు.. ప్రభుత్వానికి తనవంతుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ముందు కొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ అయిన ఎంపీ మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో వెళ్లి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. రేస్ క్లబ్ తరపున రూ.2కోట్ల విరాళ చెక్కును ఇచ్చారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసి.. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిని కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిది (జనంసాక్షి): వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని,తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని తెలిపారు.గత పోరాట ఫలితాలే నేటి స్వాతంత్ర్య తెలంగాణ అని, వాటి బీజాలను నేటి వ్యక్తులు మరిచిపోతున్నారని, ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన పొరటయోధులను గుర్తు పెట్టుకోవాలని అన్నారు.చదువుతోనే ప్రజలలో చైతన్యం కలుగుతుందని,స్థిరమైన ప్రణాళికతో కలిసి పరిష్కారం కోసం అన్వేషించాలన్నారు. సమాజంలో వెనుకబడిన వారికి సాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజంలో ఎన్నో అవకాశాలు వస్తుంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని సూచించారు.చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని,సమాజంలో మహిళలు ముందుకు వచ్చినప్పుడు అసలైన చైతన్యం వస్తుందని పేర్కొన్నారు. మహానుభావుల ఆశయాలు, ఆకాంక్షలు స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి అనసూయ ,డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, డిసిడిఓ లత, డిఈఓ అశోక్, డిటిడిఓ శంకర్, చాకలి ఎస్సీ సాధన కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నాగయ్య,రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అచ్చయ్య, జిల్లా అధ్యక్షులు ఉపేందర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జె సైదులు, చాకలి ఎస్సీ సాధన కమిటీ మహిళా నాయకురాలు పద్మ, యాకలక్ష్మి, నిర్మల, శైలజ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లన్ని చేయాలి

నల్గొండ బ్యూరో, సెప్టెంబర్ 10, (జనం సాక్షి) వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న వల్లభరావు చెరువు ను సందర్శించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం వినాయక విగ్రహాలను వల్లభరావు చెరువులో నిమజ్జనం చేయనుండగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నిమజ్జనానికి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పరిశీలించారు.ఈ నెల 16న గణేష్ నిమజ్జనం నిర్వహిస్తుండగా, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వల్లభరావు చెరువుతోపాటు,14వ మైలురాయి, నాగార్జునసాగర్ బ్రిడ్జి కింద,ఇతర ప్రాంతాలలో జిల్లా వ్యాప్తంగా విగ్రహాల నిమజ్జనం జరిగే అన్ని ప్రదేశాలలో భారకేడింగ్,క్రేన్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ ని కలెక్టర్ ఆదేశించారు.కాగా వల్లభరావు చెరువుకు 9 ఫీట్ల కన్నా తక్కువ ఉన్న విగ్రహాలు నిమర్జనానికి వస్తాయని,16 న మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10 గంటల మధ్యలో నిమజ్జనం జరుగుతుందని, ఈ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు తో పాటు,బందోబస్తు, పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలని నల్గొండ మున్సిపల్ లో చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్,ఎస్పీలతో విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ తాగునీటి చెరువులలో వినాయక విగ్రహాలు భోజనం చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా వినాయక నిమజ్జనం రోజు పోలీసు బందోబస్తులో ఉన్న సిబ్బందికి

రేడియం స్టిక్కర్స్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని,అలాగే సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయాలని,బారికేడింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు వల్లభరావు చెరువు లో విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు అవసరమైన నీటిని ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా డి-37,39 కాలువలతో పాటు అన్ని డిస్ట్రిబ్యూటర్ ఇలా కింద ఆయకట్టు చివరి భూములకు సాగునీరు వెళ్లే విధంగా చూడాలని ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్య నారాయణ రెడ్డి,ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి,డి.ఎస్.పి శివరాం రెడ్డి,జిల్లాఅగ్నిమాపక,మత్స్య,ట్రాన్స్కో తదితర అధికారులు ఉన్నారు.

జీఎస్టీ కౌన్సిల్‌లో వాడివేడి నిర్ణయాలు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) : ఒకే దేశం, ఒకే పన్ను విధానం కింద భారత్ వ్యాప్తంగా సింగిల్ ట్యాక్సేషన్ సిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. గతంలోని వివిధ రకాల స్థానిక పన్నుల స్థానంలో జీఎస్టీని ప్రవేశపెట్టింది. ఆయా ఉత్పత్తులు మరియు సేవలపై పన్నులను సమయానుగుణంగా సవరిస్తూ సామాన్యులకు ఊరట కలిగిస్తోంది. తాజాగా 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసింది. అందులో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎన్నో అంచనాలతో ప్రారంభమైన ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, ఆ శాఖ ముఖ్య అధికారులు హాజరయ్యారు. ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు, 2 కంటే ఎక్కువ ఆన్‌లైన్ చెల్లింపులపై పన్ను విధింపు, ఇన్ఫోసిస్ 32 వేల 400 కోట్ల పన్నుకు సంబంధించి కౌన్సిల్ స్పందిస్తుందని అంతా భావించారు.

ఆన్‌లైన్ గేమింగ్ మరియు క్యాసినోలకు జీఎస్టీని వర్తింపచేసిన తరువాత, ఈ రంగం నుంచి కేంద్రానికి ఆదాయం 412 శాతం పెరిగిందని ఆర్థిక మంత్రి తెలిపారు. విదేశీ విమానయాన సంస్థలకు ఉపశమనం కలిగించేలా అవి భారతదేశంలో దిగుమతి చేసుకునే సేవలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించింది. ఎంపిక చేసిన స్నాక్స్ (నమ్‌కీన్)పై జీఎస్టీ రేటు 18 నుంచి 12 శాతానికి తగ్గించబడింది. వైద్య బీమా ప్రీమియంపై పన్ను కోతకు సంబంధించి కొత్త జీవోఎంను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అందుకే దీనిపై ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. క్యాన్సర్ ఔషధాలపై పన్ను రేటును 12 నుంచి 5 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. బీ2సీ లో జీఎస్టీ బిల్లింగ్‌ను ప్రవేశపెట్టాలని భావించగా అక్టోబర్ 1 నుంచి కొత్త విధానం అమల్లోకి రానుంది. దీని ద్వారా రిటైల్ మార్కెట్‌లో పన్ను వసూళ్లు మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలచే స్థాపించబడిన విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా కేంద్రాలకు అందుతున్న నిధులు జీఎస్టీ నుంచి మినహాయించబడ్డాయి. అంటే ఇకమీదట జీఎస్టీ లేకుండానే ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల నుంచి పరిశోధనల కోసం విరాళాలను స్వీకరించే సౌలభ్యం లభిస్తోంది. సెస్ సేకరణపైనా జీవోఎం ఏర్పాటు చేయనున్నారు.

టాటా మోటార్స్ మెగా ఆఫర్స్..

- ఆ మోడల్ కార్లపై రూ.3 లక్షలు డిస్కౌంట్స్

హైదరాబాద్, సెప్టెం బర్ 10 (జనంసాక్షి) : దేశీయ టాప్ ఆటో దిగ్గజ సంస్థ టాటా మోటార్స్ పండుగ బహుమతిని సిద్ధం చేసింది. కొత్తగా కారు కొనాలనుకుంటున్న వాహన ప్రియులకు భారీ తగ్గింపులను అందుబా టులోకి తీసుకొ చ్చింది. ఈ క్రమంలో టాటా మోటార్స్ ఎంపిక చేసిన మోడళ్లపై కస్టమర్లకు రూ.3 లక్షల వరకు భారీ తగ్గింపును ప్రకటించింది. కంపెనీ తన 'ఫెస్టివల్ ఆఫ్ కార్స్' ప్రచారంలో ఎలక్ట్రిక్ వాహన మోడళ్లపై ధరల తగ్గింపును అందిస్తోంది. ఈ ఆఫర్ అక్టోబర్ 31 వరకు మాత్రమే అందుబాటులో ఉండనుంది. ఆఫర్ కింద టాటా టియాగో, టాటా పంచ్, టాటా నెక్సాన్ మోడళ్లు తగ్గింపులను అందిస్తున్నాయి. ప్రకటన ప్రకారం టాటా పంచ్ ఈవీ ధర ఇప్పుడు రూ.7.99 లక్షల నుంచి రూ.9.99 లక్షలుగా ఉండనుంది. అలాగే నెక్సాన్ ఈవీ ధరలు రూ.12.49 లక్షల నుంచి ప్రారంభమౌతాయి. ఈవీల స్వీకరణను పెంచే లక్ష్యంతో ధరల తగ్గుదల ప్రకటించబడిందని కంపెనీ వెల్లడించింది.

ఈవీల ధరలను తగ్గించడతో పాటు టాటా మోటార్స్ మరో ఆఫర్ కూడా ప్రకటించింది. దీని కింద దేశవ్యాప్తంగా 5,500 కంటే ఎక్కువ టాటా పవర్ ఛార్జింగ్ పాయింట్లలో 6 నెలల పాటు ఉచిత ఛార్జింగ్ సౌకర్యాన్ని సైతం టాటా మోటార్స్ ఆఫర్ చేస్తోంది. కస్టమర్లకు ఇంటర్-సిటీ, ఇంట్రా-సిటీ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా ఇది మారుస్తుందని కంపెనీ పేర్కొంది. సాధారణ కార్ కొనుగోలుదారులకు ఈవీలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే దీని లక్ష్యమని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స అన్నారు. అలాగే కంపెనీ ఐసీఈ వేరియంట్‌లపై డిస్కౌంట్లను కూడా ప్రకటించింది. సెప్టెంబరు 9న వివిధ ఐసీఈ మోడళ్లపై రూ.2.05 లక్షల వరకు తగ్గింపులను ప్రకటించింది.

టాటా మోటార్స్ ఇప్పటికే ఉన్న ఈవీ మోడళ్లకు తోడు కొత్త వాటికి మార్కెట్లోకి తెచ్చే పనిలో ఉంది. ఈ క్రమంలోనే టాటా మోటార్స్ తన టాటా కర్వ్ ఈవీని ఆగస్టులో రూ.17.5 లక్షల ప్రారంభ ధరతో విడుదల చేసింది. ఈ నెల ప్రారంభంలో ప్రారంభించిన ఐసీఈ వేరియంట్ ప్రారంభ ధర రూ.9.99 లక్షలుగా ఉంచింది. దేశంలో సరసమైన ధరలకు ఈవీలను అందుబాటులోకి తెచ్చే ప్రణాళికలతో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. అలాగే రానున్న పండుగ సీజన్లో కొత్త కార్ల కొనుగోళ్లను ప్రోత్సహించేందుకు కంపెనీ ఆఫర్లు, డిస్కౌంట్లను ప్రకటించింది.



వందలాది కస్టమర్లకు క్రెడ్ కుచ్చుటోపీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : తమ యాప్‌ను ప్రమోట్ చేసుకునేందుకు, కస్టమర్లను ఆకర్షించేందుకు పలు సంస్థలు యూజర్లకు చిన్నపాటి గేమ్స్ నిర్వహించి ప్రైజెస్ అందజేస్తుంటాయి. అన్ని కంపెనీలు విశ్వసనీయమైనవి కానప్పటికీ కొన్ని ప్రముఖ సంస్థలపై మాత్రం ప్రజలకు అపార నమ్మకం ఉంటుంది. క్రెడిట్ బిల్ పేమెంట్ యాప్‌గా అందరికీ పరిచయమై పలు ఇతర సేవలను కూడా ప్రవేశపెట్టిన 'క్రెడ్' విశ్వసనీయ కంపెనీల్లో ఒకటిగా పేరుగాంచింది. బెంగళూరుకు చెందిన ఒక వినియోగదారుడు '%జ=జుణ%' తనను మోసం చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇటీవల 3.25 లక్షల విలువైన జాక్‌పాట్‌ను తాను గెలుచుకున్నట్లు చెప్పాడు. అయితే 'సాంకేతిక లోపం' పేరిట కంపెనీ ఆ బహుమతిని రద్దు చేసిందని ఆవేదన చెందాడు. విజయం సాధించిన ఉత్సాహం ఎంతోసేపు మిగలలేదని లబోదిబోమన్నాడు. క్రెడ్ ఫ్రైడే జాక్‌పాట్ ఆడిన అవిరల్ సంగల్ మ్యాక్‌బుక్, ఐప్యాడ్, ఎయిర్‌పాడ్స్ మ్యాక్స్, టీయూఎంఐ బ్యాగ్‌ను గెలుచుకున్నట్లు తన పోస్టులో పేర్కొన్నాడు. టీడీఎస్ ప్రయోజనాల కోసం పాన్ వివరాలను అందించమని కంపెనీ తనను సంప్రదించినట్లు చెప్పుకొచ్చాడు. వాటిని అందించిన తరువాత అకస్మాత్తుగా బహుమతిని రద్దు చేశారని ఆరోపించాడు. కంపెనీ వ్యవస్థాపకులు కునాల్ షాను ట్యాగ్ చేస్తూ సంగల్ తన అనుభవాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. పాన్ సమాచారాన్ని సమర్పించిన తర్వాత, సాంకేతిక సమస్య కారణంగా జాక్‌పాట్ రద్దు చేయబడిందని తెలియజేసేందుకు సంగల్‌కు క్రెడ్ నుండి కాల్ వచ్చింది. అయినప్పటికీ సహృద్భావంతో కంపెనీ అతడి అకౌంట్‌లో రూ. 1000 జమ చేసింది. అతడు ఆడటానికి ఉపయోగించిన పాయింట్లను తిరిగి చెల్లించింది. దీంతో చిర్రెత్తుకొచ్చిన సంగల్.. సిగ్గులేకుండా క్రెడ్ తనకు పాయింట్లతో పాటు వెయ్యి క్యాష్‌బ్యాక్‌ని తిరిగి ఇవ్వడానికి మళ్లీ కాల్ చేసిందని దాన్ని తిరస్కరించానంటూ నిరాశ వ్యక్తం చేశాడు. బగ్ కారణంగా 200 మంది వినియోగదారులు జాక్‌పాట్‌ను గెలుచుకున్నారని కంపెనీ వెల్లడించినట్లు అతడు తర్వాత మరో అప్‌డేట్‌ను పంచుకున్నాడు. సమస్యను పరిష్కరించి విజేతలను గౌరవించడానికి బదులు రివార్డులను రద్దు చేయాలనే కంపెనీ నిర్ణయాన్ని సంగల్ విమర్శించాడు. ఇదే విషయాన్ని క్రెడ్‌కు తెలియజేశానని, వారు అలా చేయకపోతే చట్టపరంగా ముందుకెళ్లే అవకాశాలను పరిశీలిస్తానని తెలిపాడు.



22 అంతస్తుల భవనం పేల్చివేత

లూసియానా, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : అమెరికాలోని లూసియానా రాష్ట్రంలో ఉన్న లేక్ చార్లెస్‌లోని హెర్జ్ టవర్‌ను కూల్చేశారు. 22 అంతస్థుల ఆ బిల్డింగ్ క్షణాల్లో నేలమట్టం అయ్యింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పేలుడు పదార్థాలతో ఆ భవంతిని పేల్చేశాడు. కూలిన తర్వాత ఆ బిల్డింగ్‌కు చెందిన శిథిలాల దాదాపు అయిదు అంతస్తుల ఎత్తు వరకు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొన్నేళ్ల క్రితం వచ్చిన లౌరా, డెల్టా హరికేన్ల ద్వారా ఆ బిల్డింగ్ ధ్వంసమైంది. క్యాపిటల్ వన్ టవర్‌గా ఫేమస్ అయిన ఆ బిల్డింగ్.. దాదాపు నాలుగు దశాబ్దాలుగా స్థానికులకు తెలుసు. 2020లో హరికేన్ల రాకతో లూసియానాలో భారీ నష్టం జరిగింది. అయితే ఈ బిల్డింగ్ కూడా ఆ నాటి హరికేన్ ధాటికి దెబ్బతిన్నది. కిటికీలు పగిలిపోయాయి. ఆ బిల్డింగ్‌ను రిపేర్ చేసేందుకు నిర్మాణ సంస్థ అంగీకరించినా.. కోర్టు కేసు ద్వారా పేల్చివేతకు రంగం సిద్ధం చేశారు. లాస్ ఏంజిల్స్‌కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ హెర్జ్ ఇన్వెస్ట్మెంట్ గ్రూపు ఆ బిల్డింగ్ ఓనర్లు. 167 మిలియన్ల డాలర్లతో మళ్లీ ఆ బిల్డింగ్‌ను నిర్మించేందుకు రెడీ అయ్యారు. బిల్డింగ్ పేల్చివేతకు సుమారు ఏడు మిలియన్ల డాలర్లు అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాపర్టీ హెర్జ్ కంపెనీ వద్దే ఉన్నది. కానీ భవిష్యత్తుపై క్లారిటీ లేదు.

వియత్నాంను వణికించిన యాగి

- 82కు చేరిన మృతులు

వియత్నాం, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : వియత్నాంను టైఫూన్ యాగి వణికించింది. తీరని నష్టాన్ని మిగిల్చింది. ఈ విపత్తు కారణంగా వరదలు సంభవించాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో మరణించిన వారి సంఖ్య తాజాగా 82కి చేరినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. వేల సంఖ్యలో ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఉత్తర వియత్నాంలో అనేక నదుల నీటి మట్టాలు ప్రమాదకరంగా పెరిగాయి.

టైఫూన్ యాగి.. ఈ ఏడాది ఆసియాను తాకిన అత్యంత శక్తివంతమైన తుఫాన్‌గా రికార్డుకెక్కింది. శనివారం ఆ తుఫాన్ వియత్నంలోకి ఎంటర్ అయ్యింది. సుమారు 203 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. తుఫాన్ కాస్త అల్పపీడనంగా మారినా.. వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నట్లు అధికారులు హెచ్చరించారు. యెన్ బాయి ప్రావిన్సులో మూడు ఫీట్ల ఎత్తును నీరు ప్రవహిస్తున్నది. వియత్నాం తీరు ప్రాంత ప్రజలను సుమారు 50 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 12 ప్రావిన్సుల్లో స్కూళ్లను తాత్కాలికంగా మూసివేశారు.

మరోవైపు ఉత్తర వియత్నాంలో ఉన్న ఓ బిజీ బ్రిడ్జ్ .. ఆ తుఫాన్ ధాటికి కూలిపోయింది. ఉత్తర ప్రావిన్స్ ఫూ తూ లోని ఎరుపు నదిపై ఉన్న 30 ఏళ్ల నాటి వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో బ్రిడ్జ్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న పలు కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలు ఆ నీటిలో కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో పది మందికిపైగా గల్లంతైనట్లు వియత్నాం మీడియా నివేదించింది.

ఫూ తూ ప్రావిన్సులో ఉన్న ఆ బ్రిడ్జ్‌ను ఫాంగ్ చావు బ్రిడ్జ్‌గా పిలుస్తారు. దాదాపు 375 మీటర్ల పొడుగు ఉన్న ఆ బ్రిడ్జ్‌లో ఇంకా కొంత భాగం అలాగే ఉన్నది. బ్రిడ్జ్‌ను వీలైనంత త్వరగా నిర్మించాలని ఆర్మీని ఆదేశించినట్లు ప్రధాని హెూ తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఈ నదిపై ఉన్న పలు వంతెనలపై రాకపోకలపై పరిమితి విధించారు. నదిలోకి బ్రిడ్జి కూలుతున్న షాకింగ్ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

నిరాశ్రయ జోన్‌పై ఇజ్రాయెల్ దాడి

- 40 మంది మృతి

గాజా, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా పాలస్తీనాపై ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకు పడుతున్నది. దక్షిణ గాజా స్ట్రిప్‌పై జరిపిన వైమానిక దాడుల్లో 40 మంది మృతి చెందగా, మరో 60 మందికి పైగా పాలస్తీనీయులు గాయపడ్డారు. గాజా పట్టీలోని ఖాన్ యునిస్, అల్-మవాసిలో ఏర్పాటు చేసిన నిరాశ్రయ జోన్‌పై ఇజ్రాయెల్ సైన్యం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. గతంలో దీనిని సురక్షితమైన జోన్ అని, ఎలాంటి దాడులు జరగబోవని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అయినప్పటికీ దాడికి పాల్పడడం గమనార్హం. అయితే, హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని మాత్రమే ఈ దాడులు చేశామంటూ సైన్యం పేర్కొంది. గ్రాజా స్ట్రిప్‌లోని ఉగ్రవాద సంస్థలు ఇజ్రాయెల్ ప్రాంతాలు, సైన్యానికి వ్యతిరేంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, అందుకే దాడి చేస్తున్నట్లు పేర్కొంది. కాగా, దాడి రాత్రిపూట దాడి జరిగిందని, 40 మంది చనిపోగా 60 మంది గాయపడ్డారని, క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించామని సివిల్ డిఫెన్స్ ప్రతినిధి మహమూద్ బసల్ తెలిపారు. స్థానిక శిభిరాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు దాడులకు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదని, దీంతో చాలా మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. 15 మంది ఆచూకీలేకుండా పోయారని తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని వెల్లడించారు.

మణిపూర్‌లో మళ్లీ కర్ఫ్యూ.. ఇంటర్నెట్ సేవలు బంద్

ఇంపాల్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. కుకీ-మైతేయి వర్గాల మధ్య ఘర్షణలతో గతేడాది అట్టుడికిన ఈశాన్య రాష్ట్రంలో మళ్లీ అగ్గి రాజుకుంది. రాకెట్, డ్రోన్ బాంబు దాడులతో ఈసారి మరింత హైటెన్షన్ నెలకొంది. తాజా ఘర్షణల్లో సుమారు 11 మంది ప్రాణాలు కోల్పోయారు. సోమవారం కూడా మణిపూర్‌లో పలు ప్రాంతాల్లో నిరసనలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పలు జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. శాంతి భద్రతల దృష్ట్యా తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి కర్ఫ్యూ విధిస్తున్నట్లు జిల్లా యంత్రాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిషేధించింది. అయితే, కర్ఫ్యూ సమయంలో అత్యవసర సేవలకు మినహాయింపులు ఇచ్చారు. మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. జాతుల మధ్య పోరాటానికి డ్రోన్లు, క్షిపణులను వినియోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఈ దాడుల్లో 11 మంది మరణించారు. ఈ నేపథ్యంలో డ్రోన్, క్షిపణి దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. సోమవారం ఇంఫాల్‌లోని రాజ్‌భవన్ ఎదుట పెద్ద సంఖ్యలో బైఠాయించారు. హింసాత్మక ఘటనలు పెరుగడంతో రాష్ట్రంలో విద్యాసంస్థలను సెప్టెంబర్ 9, 10న మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

51 మంది వైద్యులకు నోటీసులు

- నిరసన వ్యక్తం చేస్తే బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్న అథారిటీ..!

కోల్‌కతా, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి యాజమాన్యం 51 మంది వైద్యులకు నోటీసులు జారీచేసింది. బుధవారం విచారణ కమిటీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రమాదంలో పడేశారని.. బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని.. పని వాతావరణాన్ని పాడు చేశారంటూ నోటీసుల్లో పేర్కొంది. కమిటీ ఎదుట తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనని ఆసుపత్రి అథారిటీ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆర్‌జీ కర్ హాస్పిటల్ ప్రత్యేక కౌన్సిల్ కమిటీ నిర్ణయం ప్రకారం 51 మంది వైద్యులను విచారణ కమిటీ పిలిపించే వరకు ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు.

నోటీసులపై ఆసుపత్రి ప్రిన్సిపాల్ సంతకాలు చేశారు. కాలేజీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధం విధించినట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ జాబితాలో సీనియర్ రెసిడెంట్స్, హౌస్ స్టాఫ్, ఇంటర్న్స్, ప్రొఫెసర్లు ఉన్నారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య అనంతరం ఆగస్టు 9 నుంచి జూనియర్ వైద్యులు నిరసన చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటన ఈ ఘటన దేశవ్యాప్తంగా దుమారం రేగడంతో పాటు పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్‌లో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మరణించిన వైద్యుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తమ 'వర్క్ సమ్మె' కొనసాగుతుందని చెప్పారు.

అయితే మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా విధుల్లో చేరాలని వైద్యులను సుప్రీంకోర్టు ఆదేశించింది. వైద్యులు విధుల్లో చేరకుంటే వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ మేరకు సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఈ కేసు దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టును సుప్రీంకోర్టులో సమర్పించింది. బెంగాల్ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును కూడా కోర్టులో దాఖలు చేసింది. వైద్యులు పనిచేయక 23 మంది మరణించారని అందులో పేర్కొన్నారు. విచారణ అనంతరం కోర్టు సీబీఐని కొత్త స్టేటస్ రిపోర్టును కోరింది. విచారణ సంస్థకు కోర్టు వారం రోజుల గడువు ఇచ్చింది. అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు సెప్టెంబర్ 17కి వాయిదా వేసింది.

కులం, మతం పేరుతో విభజన చిచ్చుకు

కాషాయ పార్టీ కుయుక్తులు

- ప్రమోద్ తివారీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో కాషాయ పార్టీ, ఆరెస్సెస్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ డిబేట్‌గా మారాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా మాట్లాడటం రాహుల్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. చైనాను కీర్తిస్తూ దేశాన్ని తక్కువ చేసి మాట్లాడటం రాహుల్‌కు తగదని కాషాయ నేతలు మండిపడుతున్నారు. మరోవైపు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్లో తప్పులేదని కాంగ్రెస్ నేతలు సమర్థిస్తున్నారు. రాహుల్ ప్రకటనపై యూపీ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ స్పందించారు. కులం, మతం ఆధారంగా దేశంలో ప్రజల మధ్య విభజన చిచ్చు రగల్చాలని బీజేపీ, ఆరెస్సెస్ భావిస్తున్నాయని ఆయన ఆరోపించారు. దేశంలో మతోన్మాదం చొప్పించి ప్రజలను విభజించాలని కాషాయ శ్రేణులు కుయుక్తులు పన్నుతున్నాయని అన్నారు. రాహుల్ గాంధీ ఈ విషయాలనే ప్రజల ముందుంచారని, ఆయన వ్యాఖ్యల్లో నూరుశాతం వాస్తవముందని స్పష్టం చేశారు. కాగా, రాహుల్ గాంధీ టెక్సాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరెస్సెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో భారత సంతతికి చెందిన వారిని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ భారత్ ఒకే ఆలోచనకు సంబంధించిందని ఆరెస్సెస్ భావిస్తుందని, కానీ తాము భారత్ విభిన్న ఆలోచనలకు వేదికగా భావిస్తామని చెప్పుకొచ్చారు. కొన్ని మతాలు, భాషలను ఆరెస్సెస్ తక్కువగా పరిగణిస్తుందని వ్యాఖ్యానించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 సెప్టెంబర్ 2024
తెలంగాణ

సిరిసిల్ల నేతన్న.. అందేనా భరోసా..!

● సర్కారు నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం.. ● స్వాగతిస్తున్న కార్మిక సంఘాల నేతన్నలు..

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వరుస సంక్షోభాల మధ్య నేతన్నలు చితికిపోయిన పరిస్థితి. కొంతకాలంగా ఉపాధి కల్పించాలని కోరుతూ వస్త్ర పరిశ్రమ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు. భరోసా కోసం ఎదురుచూపులు. సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్డర్ ఇవ్వడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలలోని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్న క్రమంలో సిరిసిల్ల నుంచి" జనంసాక్షి' ప్రత్యేక కథనం.

రాజన్న సిరిసిల్ల బ్యూరో సెప్టెంబర్ 10 (జనంసాక్షి): సంవత్సర కాలంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నేతన్నలకు ఉపాధి ప్రశ్నార్థకంగా మారింది. గత ప్రభుత్వం పోతూ పోతూ బతుకమ్మ చీరల బకాయిలను పెద్ద ఎత్తున మిగిల్చి పోవడంతో వస్త్ర పరిశ్రమ అతలాకుతలం అయింది. బతుకమ్మ చీరల ఆర్డర్లపై అనేక అవినీతి ఆరోపణలు చోటుచేసుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల ఉపాధికి కొత్త మార్గాన్ని చూపుతామని హామీ ఇచ్చింది. కొంతమేరకు పాత బకాయిలు చెల్లించింది కూడా. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సిరిసిల్ల నేతన్నలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్స్ కు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడంతో పాటు సిరిసిల్ల మ్యాక్స్ సొసైటీలకు మహిళా స్వశక్తి సంఘాలకు సంబంధించి 30 లక్షల చీరల ఆర్డర్ను కేటాయించింది. సుమారు 8, లక్షల4 వేల మీటర్లు మ్యాక్స్ సంఘాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది.

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేసిన ఈ ప్రకటన ఇప్పుడు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఊపిరి పోస్తోంది. గతంలో బతుకమ్మ చీరల మాదిరిగా కాకుండా నాణ్యంగా మహిళలు మెచ్చేలా రూపొందిస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికైతే చీరల నమూనా ఎలా ఉంటుందనే అంశంపై స్పష్టత రాలేదు. ఏ ఫార్మేట్లో ఇచ్చిన తాము తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు నేతన్నలు స్పష్టం చేస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వమే గతంలో చెప్పిన మాదిరిగా నూలు అందించి తయారు చేస్తుందా..? అన్న విషయం స్పష్టత రావాల్సి ఉంది. ఇది ఏమైనా సిరిసిల్ల నేతన్నల ఉపాధికి భరోసాను ఇచ్చే మాట రాష్ట్ర ప్రభుత్వం నుండి రావడం స్వాగతించే విషయమేనని పరిశ్రమలోని అన్ని వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్డర్లకు తోడుగా కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని ఆర్డర్లను తీసుకు రాగలిగితే సిరిసిల్ల నేతన్నలకు సంవత్సరమంతా ఉపాధి దొరికే అవకాశం ఉంటుందని కొందరు కార్మిక నాయకులు చెబుతున్న మాట. వీటితోపాటు సిరిసిల్ల కార్మికులను యజమానులుగా మార్చే వర్కర్ టు ఓనర్ పథకంపై స్పష్టత రావాల్సి ఉంది. సిరిసిల్ల నేతన్నలను ఆందోళన పరిచే అంశం మరోటి ఉంది. వస్త్ర పరిశ్రమకు అందిస్తున్న విద్యుత్ సరఫరా విషయంలో గతంలో నాలుగో కేటగిరీలో 50% సబ్సిడీతో పరిశ్రమకు విద్యుత్తు అందించేవారు. కారణమైన గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఎస్ ఎస్ వై యూనిట్ల పేరుతో మూడవ కేటగిరీలోకి తీసుకురావడంతో పారిశ్రామికులకు సమస్యగా తయారైంది. ఈ విషయంలో గతంలో మాజీ చేనేత జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని బకాయిలు భారీగా పేరుకు పోవడంతో పరిశ్రమలు నడిపే పరిస్థితి కూడా లేకుండా పోయిందని పలువురు నేతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు నుంచి మొదలుకొని కోటి దాటిన బకాయిలతో ఒక్కొక్కరిది ఒక్కో ఆవేదన ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు మొరపెట్టుకున్న సానుకూలంగా స్పందించినట్లు కనిపించిన స్పష్టత రాని పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతోంది. పక్కన మహారాష్ట్ర భీమండిలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు యూనిట్ కు 15 రూపాయలు దాటిన రూ.3.50 పైసలకి అందిస్తున్న పరిస్థితి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ విషయంలో స్పష్టత ఇచ్చి పరిశ్రమను ఆదుకునే చర్యలు వేగవంతం చేయాలని పరిశ్రమలోని అన్ని వర్గాలు కోరుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ నేతగా గతంలోని పాదయాత్ర ద్వారా వచ్చినప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని యజమానులు మినహా అన్ని వర్గాల తో మమేకమై వారి సమస్యలను, సమస్య మూల లను చర్చించిన పరిస్థితి ఉంది అన్ని పరిస్థితులు దగ్గరుండి గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పక వస్త్ర పరిశ్రమను నిలబెడతారని ఆశాభావంతో సిరిసిల్ల నేతన్నలు ఉన్నారు.

ప్రతి మాసం సివిల్ రైట్స్ డే ను తప్పక నిర్వహించాలి

● బక్కి వెంకటయ్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (జనంసాక్షి): జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో లాండ్ సర్వీసెస్, అట్రాసిటీ పైన కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అట్రాసిటీ కేసులు, భూ సంబంధ కేసులు, సర్వీస్ మాటర్స్ లకు సంబంధించిన వాటిపై ఒక నెల లోపు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు కమిషన్ పర్యటిసు న్నదని చెప్పారు. జిల్లా స్థాయి సమావేశ వివరాలను కమిషన్ కు తెలియపరచాలని పేర్కొన్నారు. కేసుల పూర్వాపరాలను పోలీసు అధికారులు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీ దారులను గౌరవించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గురుకులాలను అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలని చెప్పారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన వసతి గృహాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణ కోసం కమిటీ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన వారికి నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తున్నామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా నమోదైన కేసుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు కేసులకు సంబంధించి పలువురు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. కమిషన్ సభ్యురాలు నీలాబాయి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువు కోవడం ద్వారా చట్టాలు తెలుసుకోవచ్చని అన్నారు. కమిషన్ సభ్యుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, నిజమైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని అన్నారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, న్యాయం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీవోలు రంగనాథరావు, ప్రభాకర్, డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

ఏర్వతారోహకుడిని అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీలు

బోధన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : పర్వతారోహణ పట్ల అభిరుచిని పెంపొందించుకుని ప్రపంచ ప్రఖ్యాత పర్వతాలను అధిరోహిస్తున్న నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఏ.మారుతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించేందుకు సమాయత్తమైంది మారుతి, ఇప్పటికే కిలిమంజారో పర్వతాన్ని, రష్యాలోని అత్యంత ఎత్తైన ఎల్బ్రోస్ పర్వతాలను అధిరోహించడం ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్న మారుతి ఎవరెస్టు అధిరోహణ లక్ష్యాన్ని సైతం సాధించాలని ఆకాంక్షించారు. పర్వతారోహకుడు మారుతికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

ఏఐటీయూసీ నాయకులకు వినతీపత్రం

● సింగరేణి మారుపేర్లు..విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణిలో మారుపేర్లతో గత కొన్ని దశాబ్దాల పాటు పనిచేసి మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో సింగరేణి మారుపేర్లు..విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంకు వినతిపత్రం ఇచ్చారు.సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని బాధితులు కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సమస్యపై నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు ఏఐటీయుసి నాయకులు, కార్యకర్తలు ఎం.చక్రపాణి, కన్నం లక్ష్మి నారాయణ, పొన్నం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల సవరణపై ఐఓఎల్‌తో సమావేశం..

కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్..

గోదావరిఖని, జనంసాక్షి : హైదరాబాద్‌లో లేబర్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం కనీస వేతనాల సవరణపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఓఎల్ కో-ఆర్డినేషన్ కమిటీతో సమావేశమై వివిధ విషయాలపై చర్చించారు. ప్రధానంగా దేశంలో మొదటిసారి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐఓఎల్ స్టడీ ప్రకారం మినిమం వేజెస్ పై అధ్యయనం చేయలేదని.. మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం ఐఓఎల్ సూచనలు తీసుకొని వాటిపై సమగ్రమైన నివేధిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఓఎల్ వేజ్ స్పెషలిస్ట్ అనూప్, ఐఓఎల్ డైరెక్టర్ రంజిత్‌ప్రకాష్, సేస్ నుంచి అర్చన, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాజూ, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్, వికాస్‌కుమార్‌యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాడూరికి ఘన సన్మానం

మంథని, (జనంసాక్షి) : మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆప్తమిత్రుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితగా అవార్డు అందుకున్న తాడూరి సంపత్ కుమార్ ను ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించినారు. అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం యైటింక్లయిన్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ గత పదిహేనేళ్లుగా జల్లారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి ఇటీవలే సిరిసిల్లా జిల్లా దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సంపత్ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు, ఆప్తమిత్రులు, సవాయి గణేష్, చాట్లపల్లి సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆర్‌జీ-1లో బొగ్గు ఉత్పత్తి 87శాతం..

● జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి రామగుండం ఏరియా-1లో బొగ్గు ఉత్పత్తి వివరాలను ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ వెల్లడించారు.సోమవారం జీఎం సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం లలిత్‌కుమార్ మాట్లాడారు.ఆర్‌జీ-1 ఏరియాలో ఆగస్టు మాసంలో 3,65,700 లక్షల టన్నులకు గాను 2,90,647 లక్షల టన్నులతో 87శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.వర్షాల వలన ఉత్పత్తిలో విఘాతం ఏర్పడిందని పేర్కొన్నారు.రాబోయే నెలలో 100శాతం ఉత్పతి సాధిస్తామని ఆయన వెల్లడించారు.ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పనిచేసి రానున్న రోజులలో 100 శాతం ఉత్పత్తి సాధించాలని జీఎం తెలిపారు.అదే విధంగా ఆగస్టు 31వ తేదీ ఈ సంవత్సరానికి గాను 19,47,700 లక్షల టన్నులకు గాను 17,00,300 లక్షల టన్నులతో 87శాతం శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.ఆర్‌జీ-1 ఏరియాలో ఇప్పటి వరకు 1758 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయ్యారని, 1506 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామని తెలిపారు.అదే విధంగా 133 మందికి రూ.25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని పేర్కొన్నారు.14 మందికి ఎంఎంసి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు ఆర్‌జీ-1 ఏరియాలో మొత్తం 1653 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జీఎం పేర్కొన్నారు.సిపిఆర్ఏంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5831 మందికి మెడికల్ కార్డ్‌లను పదవివిరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిందని జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు.వాటిలో 4986 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ఎనర్జీ రామగుండం ఏరియా-1 సింగరేణి యాజమాన్యం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించటానికి విఠల్‌నగర్‌లో సుమారు రూ.3 కోట్ల ఖర్చుతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభ శిలాఫలకం, రూ.5 కోట్ల వ్యయంతో గోదావరిఖనిలో వివిధ కాలనీలలో 23 కిలోమీటర్ల పరిధితో రోడ్ల పునరుద్ధరణ శిలాఫలకాలను ఆవిష్కరించారని జీఎం పేర్కొన్నారు.మూతపడిన మేడిపల్లి ఓపన్‌కాస్ట్‌లో 500 మెగావాట్ల సామర్థ్యం గల పంపుడ్ స్టోరేజి పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదనల గురించి స్థల పరిశీలన చేసారని జీఎం తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌ను టాటా కన్సల్టెంట్ సంస్థ ద్వారా పరిశీలన చేస్తున్నారన్నారు.సింగరేణి వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే 'మెగా ప్లాంటేషన్ కార్యక్రమం' మేడిపల్లి ఉపరితల గనిలో ఘనంగా నిర్వహించామన్నారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించటానికి ఎక్కడ ఖాలీ ప్రదేశం ఉన్నా మొక్కలు నాటాలని..నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలనే ఉద్దేశంతో ఆర్‌జీ-1 ఏరియాలో 1990 నుండి 2023 వరకు 1563 హెక్టార్లలో 25 లక్షల చెట్లను నాటడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 119 హెక్టార్లలో 2,51,655 చెట్లను నాటడం జరుగుతుంది. మేడిపల్లి ఓసిపి లో 603 హెక్టార్లలో 13 లక్షల చెట్లను నాటడం జరిగింది.1 కోటి 59 లక్షల రూపాయల సి.యస్.ఆర్. నిధులు వెచ్చించి రాజీవ్ రహదారి వెంబడి 24 కిలో మీటర్ల మేర మొక్కలు నాటించి..వాటిని పరిరక్షించడం జరుగుతున్నదన్నారు.పర్యావరణ పరిరక్షణ కొరకు 1620 హెక్టార్లలో 25.24 లక్షల మొక్కలు పెంచడం జరిగిందని జీఎం తెలిపారు.ఆర్‌పీ అండ్ ఎన్‌సీఆర్ఏపీ పనులలో భాగంగా రూ.277 లక్షల నిధులు వెచ్చించి సుందిళ్ల, జనగామ ముస్త్యాల గ్రామాలకు ఖర్చు చేయడం జరిగింది.372 లక్షలు నిధులు లింగాపూర్, మేడపల్లి, మల్కాపూర్, రామగుండం ఓల్డ్ విలేజ్, పాములపేట గ్రామాలకు ఖర్చు చేయడం జరుగుతుంది.ఆర్‌పీ అండ్ ఎన్‌సీఆర్ఏపీ పనులలో భాగంగా పరిసర గ్రామాలకు 397 సోలార్ లైట్లు, సిసి రోడ్లు పెట్టడం జరిగింది.పరిసర గ్రామాలకు త్రాగునీటి కొరకు ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

రామగుండం ఏరియా-1 జిడికే 2,2ఎ, 5ఓసీలో సైట్ ఆఫీస్‌ను తెలంగాణ రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు చేతులమీదుగా ప్రారంభించటం జరిగింది. జిడికే ఓసీ-5 ఉద్యోగుల సంక్షేమం కోసం నూతనంగా సైట్ ఆఫీస్‌ను అన్ని హంగులతో ఆధునీకరించి సుమారు 1.3 కోట్ల వ్యయంతో ప్రారంభించడం జరిగిందని అన్నారు.సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కల్పన (సి.యస్.ఆర్) లో భాగముగా నిరుద్యోగ యువతకు ఓపన్ కాస్ట్‌లలో నడిచే భారీ యంత్రములు వోల్వో డంఫ్ ట్రక్ ఆఫరేటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించబడినది. 52 మందికి వోల్వో డంప్ ట్రక్ శిక్షణను ఇవ్వటం జరుగుతుంది. వర్షాకాలం దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండుటకు జిడికే ఓసి.5 నూతన వాటర్ పంపుల ఏర్పాటు చేయటం జరిగిందని, వర్షపు నీటిని తొలగించుటకు ప్రణాళికలు చేయటం జరిగిందని, ఉత్పత్తి కి అంతరాయం కలగుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామనితెలిపారు.సమిష్టి కృషితో అందరం కలిసి కట్టుగా ఆర్.జి.1 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను సాదించుకోవాలని జిఎం తెలిపారు. ఈ సంవత్సరం కంపెని నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా, రక్షణతో ఉత్పత్తి చేసి కంపెనీ అభివృద్ధిలో అందరం భాగస్వాములు కావాలని జీఎం కోరారు.

విలేకరుల సమావేశంలో పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఏజిఎం (ఐఈడి) ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మి బాయి, క్వాలిటీ అధికారి సాయిప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీఓ హనుమంత రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత..

కేటీఆర్, హరీష్ రావు భారస నేతలకు లేదు

హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం ... ఇక స్పీకర్ నిర్ణయమే కీలకం..

ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్..

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) : పార్టీ పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్, హరీష్ రావు, భారస నేతలకు లేదని కొరివి వేణుగోపాల్ ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరోపించారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ... బారాస తెలంగాణ లో రాజకీయాలను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. కోర్టు తీర్పును అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఈ సంస్కృతి కేసీఆర్ నుండే వచ్చిందని అందుకే ఈ విషయం పై కేసీఆర్, కేటీఆర్, భారస నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. అవసరమైతే డివిజన్ బెంచ్, కాకుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందన్నారు. గతంలో కాంగ్రెస్, సీపీఐ, వైసీపీ, టీడీపీ నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుందని అవన్నీ దాచిపెట్టి తగుదునమ్మా... అని నేడు నీతులు వల్లిస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో పార్టీ పెద్దలతోనూ, న్యాయ నిపుణులతోనూ చర్చించి దీనిపై తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏదో సాధించామనుకుని సంతోషపడుతూ గోతికాడి గుంటనక్కలా లొట్టలు వేస్తూ... ప్రకటనలు చేస్తున్నారని రాజకీయాలను భ్రష్టు పట్టించిన తీరును ఖండించారు. హై కోర్టు తీర్పు పట్ల ఏదో సాధించామని సంబరాలు చేసుకోవడం కాదని భారస హయాంలో మీరు తోడుకున్న బొందలో మీరే పడ్డారని దుయ్యపట్టారు. అయితే పార్టీ ఫిరాయింపులపై హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని రాజకీయ పార్టీలకు అతీతంగా, రాజ్యాంగ బద్ధంగా స్పీకర్ వ్యవహరించవలసిన అవసరం ఉన్నదని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు బోయినపల్లి చంద్రయ్య, బాపూరెడ్డి, నల్లాల శ్రీనివాస్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంత్ స్థానంలో రింకూ..!

కెప్టెన్‌గా మయాంక్

దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ రెండు రోజుల్లో మొదలవ్వనుంది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు ఎంపికైన వాళ్లు విశ్రాంతి తీసుకోనున్నారు. అందుకని దులీప్ ట్రోఫీ నుంచి ఓపెనర్ యశస్వీ జైస్వాల్, వికెట్ కీపర్ రిషభ్ పంత్‌లతో పలువురు ఆటగాళ్లకు బీసీసీఐ బ్రేక్ ఇచ్చింది. మంగళవారం బీసీసీఐ దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ కోసం స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇండియా బీ తరఫున ఫినిషర్ రింకూ సింగ్ ఆడనున్నాడు. ఓపెనర్ మయంక్ అగర్వాల్ ఇండియా ఏ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 12 నుంచి దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ జరుగనుంది. ఈసారి ఇండియా బీ తరఫున పంత్ బదులు రింకూ బరిలోకి దిగనున్నాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ స్థానలో సుయాశ్ ప్రభుదేశాయ్ ఆడనున్నాడు. ఇండియా ఏ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నుంచి మయాంక్ అగర్వాల్ పగ్గాలు అందుకోనున్నాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు స్క్వాడ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, అకాశ్ దీప్, అక్షర్ పటేల్‌లు సైతం దులీప్ ట్రోఫీ రెండో రౌండ్‌లో ఆడడం లేదు. తొలి రౌండ్‌లో ఇండియా ఏపై ఇండియా బీ, ఇండియా డీపై ఇండియా సీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

ధోనీనే అత్యుత్తమ కెప్టెన్..!

ఇంగ్లండ్ సారథుల్లో అతడే బెస్ట్

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మోయిన్ అలీ ఇక ఫ్రాంచైజీ జట్లకు మాత్రమే ఆడనున్నాడు. యాషెస్ సిరీస్ హీరోగా, వరల్డ్ కప్ హీరోగా అతడు 10 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌ను ముగించాడు. ఇన్నేండ్ల తన క్రికెట్ ప్రయాణంలో తాను మెచ్చిన కెప్టెన్ల గురించి మోయిన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ మాజీ ఆల్‌రౌండర్ తాజాగా తాను చూసిన అత్యుత్తమ కెప్టెన్ పేరు చెప్పాడు. అలాగని అతడు ఇంగ్లండ్ మాజీ సారథుల్లో ఒకరిని ఎంచుకోలేదు. ఇంతకూ అలీ దృష్టిల్లో అత్యుత్తమ కెప్టెన్ ఎవరో తెలుసా.. ఇంకెవరు మన మహేంద్ర సింగ్ ధోనీ ఇంగ్లండ్ జట్టు చిరస్మరణీయ విజయాల్లో భాగమైన మోయిన్ అలీ.. 'అత్యుత్తమ కెప్టెన్ ఎవరు?' అనే ప్రశ్నకు ఏమాత్రం ఆలోచించలేదు. కచ్చితంగా అతడు 'ఎంఎస్ ధోనీ' అని ఠక్కున చెప్పాడు. ఇక ఇంగ్లండ్ సారథుల విషయానికొస్తే.. 'ఇయాన్ మోర్గాన్ బెస్ట్ కెప్టెన్' అని అలీ తెలిపాడు. 'మోర్గాన్‌లో ఓ కెప్టెన్‌కు ఉండాల్సిన మంచి లక్షణాలన్నీ ఉన్నాయి. అతడి నాయకత్వం బాగుంటుంది. మోర్గాన్ చాలా శక్తివంతమైనవాడు' అని అలీ వెల్లడించాడు. ఇంగ్లండ్ వన్డే వరల్డ్ కప్ కలను నిజం చేసిన మోర్గాన్ కెప్టెన్సీలోనే అలీకి వన్డే, టీ20ల్లో ఎక్కువ అవకాశాలు వచ్చాయి. అందుకని అతడిని బెస్ట్ కెప్టెన్‌గా ఎంచుకొని ఉంటాడని సమాచారం. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడిన మోయిన అలీ.. ధోనీని కెప్టెన్సీకి ఫిదా అయ్యాడు. 'బౌలర్లను తెలివిగా ఉపయోగించడం, మ్యాచ్ ఆసాంతం ప్రశాంతంగా ఉండడం వంటి గుణాలున్న మహీ భాయ్ సారథ్యం

చాలా బాగుంటుంద'ని అతడు కితాబు ఇచ్చాడు. అలీ 2021 నుంచి 2023 ఎడిషన్ వరకూ సీఎస్కే తరఫున ఆడాడు.

మోర్గాన్‌తో మోయిన్ అలీ ఎంపిక చేయనందుకేనా..?

ఇంగ్లండ్ సీనియర్ ఆల్‌రౌండర్ అయిన మోయిన్ అలీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 10 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు అతడు సెప్టెంబర్ 8, ఆదివారం రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇంగ్లండ్ టీ20 వరల్డ్ కప్ హీరో అయిన మోయిన్ అలీఇకపై ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే కనిపించనున్నాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు అలీని సెలెక్టర్లు పక్కన పెట్టేశారు. దాంతో, ఇకపై మరో అవకాశం రావడం కష్టమనుకున్న అతడు వీడ్కోలు నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

పొట్టి ప్రపంచకప్(2022) ట్రోఫీతో..

స్పిన్ ఆల్‌రౌండర్ అయిన అలీ 2014లో అరంగేట్రం చేశాడు. 2015లో టెస్టు క్యాప్ దక్కించుకున్నాడు. లోయర్ ఆర్డర్‌లో ధాటిగా ఆడగల సామర్థ్యంతో, స్పిన్‌తో మాయ చేయగల నైపుణ్యంతో జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. 2019లో వన్డే వరల్డ్ కప్, 2022లో టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో మోయిన్ సభ్యుడు.

అలీ..ఆఖరిసారిగా

ఇంగ్లండ్ తరఫున 10 ఏండ్ల కెరీర్‌లో ఇప్పటివరకూ అతడు 138 వన్డేలు, 92 టీ20లు ఆడాడు. బ్యాటుతో పాటు బంతితోనూ చెలరేగిపోయే అలీ ఇంగ్లండ్ జట్టు యాషెస్ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 336 వికెట్లు పడగొట్టాడు. ఈమధ్యే ముగిసిన టీ20 వరల్డ్ కప్(లో మోయిన్ అలీ ఆఖరిసారిగా ఇంగ్లండ్ జెర్సీ వేసుకున్నాడు. సెమీఫైనల్లో టీమిండియా చేతిలో జోస్ బట్లర్ సేన ఓడిన విషయం తెలిసిందే.

ఫ్రాంచైజీ మారిన రైనా..!

భారత మాజీ ఆల్‌రౌండర్ సురేశ్ రైనా మళ్లీ బ్యాటుతో బాదేందుకు సిద్ధమవుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు తర్వాత ఫ్రాంచైజ్ క్రికెట్‌లో మెరుస్తున్న రైనా.. ఇక యూఎస్ టీ10 లీగ్‌లో తన మార్క్ ఆటతో చెలరేగనున్నాడు. కొత్త ఫ్రాంచైజీ చికాగో ప్లేయర్స్ తరఫున పరుగుల వరద పారించేందుకు ఈ లెఫ్ట్ హ్యాండర్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడు. ఈ విషయాన్ని రైనా సోషల్ మీడియా వేదికగా మంగళవారం అందరితో పంచుకున్నాడు. 'యూఎస్ మాస్టర్స్ టీ10 లీగ్‌లో భాగం అవుతున్నందుకు చాలా థ్రిల్‌గా ఉంది. ఈమధ్య కాలంలో బాగా పాపులర్ అవుతున్న టీ10 లీగ్‌లో ఆడడాన్ని ఎంజాయ్ చేయబోతున్నా. అమెరికాలోని క్రికెట్ అభిమానుల ముందు ఆడేందుకు ఎంతో ఆతృతగా ఉన్నాను' అని రైనా ఎక్స్ పోస్ట్‌లో తెలిపాడు.

వరల్డ్ కప్ హీరో..

యూఎస్ మాస్టర్స్ టీ10 లీగ్ ఈ ఏడాది నవంబర్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ జరుగనుంది. ఈ లీగ్‌లో రైనాతో పాటు భారత మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్, పవన్ నేగీలు కూడా చికాగో ప్లేయర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఫినిషర్‌గా పేరొందిన రైనా 2011 వరల్డ్ కప్ గెలుపొందిన టీమిండియాలో సభ్యుడు ఒకప్పుడు సహచరుడు యువరాజ్ సింగ్‌తో కలిసి టీమిండియాకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన రైనా.. అనంతరం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన ఆటగాడిగా చితక్కొట్టాడు. కొన్నాళ్లుగా ఆటకు దూరమైన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఇండియన్ వెటరన్ ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్‌లోనూ బ్యాటుతో, బంతితో రఫ్పాడించాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ధోనీ తర్వాతి స్థానం రైనాదే అన్నట్టుగా ఉండేది. అందరూ అతడిని చిన్న తాలా అని ముద్దుగా పిలిచేవాళ్లు. తన విధ్వంసక ఆటతో అభిమానులను అలరించిన రైనా సీఎస్కే తరఫున నాలుగు ట్రోఫీలు గెలిచాడు. ఊచకోతకు కేరాఫ్ అనిపించే ఈ లెఫ్ట్ హ్యాండర్ చెన్నైకి 205 మ్యాచుల్లో ప్రాతినిధ్యం వహించాడు. 136.6 సగటుతో రైనా 5,528 పరుగులు సాధించాడు. 2022లో ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రైనా ప్రస్తుతం యువ ఆటగాళ్లకు కోచింగ్ ఇస్తున్నాడు.

పసిడి విజేతలకు 75 లక్షలు

పారా యోధులకు భారీ ప్రైజ్‌మనీ

పారాలింపిక్స్‌లో కొత్త చరిత్ర సృష్టించిన భారత క్రీడాకారులపై కానుకల వర్షం కురుస్తోంది. చెక్కుచెదరని సంకల్పంతో, అసమాన పోరాటంతో పతకాల పంట పండించిన యోధులకు భారీ ప్రైజ్‌మనీ దక్కనుంది. విశ్వ క్రీడల్లో పసిడి కొల్లగొట్టిన ఏడుగురి తలా రూ.75 లక్షలు ఇస్తామని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. పారాలింపిక్స్‌లో వెండి పతకం సాధించినవాళ్లకు రూ. 50 లక్షలు, కాంస్యంతో పోడియం మీద నిలిచిన వాళ్లకు రూ.30 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని ఆయన చెప్పారు. ఇక మిక్స్‌డ్ టీమ్ విభాంలో పతకంతో సత్తా చాటినవాళ్లకు రూ.22.5 లక్షల నగదు ఇవ్వనున్నట్టు మాండవీయ ఓ ప్రకటనలో తెలిపారు.

రికార్డులు తిరగరాస్తూ..

పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు కొత్త చరిత్ర లిఖించారు. రికార్డులు తిరగరాస్తూ పారా విశ్వ క్రీడల చరిత్రలోనే దేశానికి అత్యధిక పతకాలు అందించారు. దాంతో, భారత్ ఖాతాలో మునుపెన్నడూ లేని విధంగా 29 పతకాలు వచ్చి చేరాయి. పారిస్‌లో మన క్రీడాకారులు పారా విశ్వ క్రీడల్లో 7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్య పతకాలు కొల్లగొట్టారు. దాంతో, ఈసారి ఇండియా పతకాల పట్టికలో 18వ స్థానంలో నిలిచింది.

అవని, మోనా, మనీశ్, ప్రీతి

పారాలింపిక్స్ ఆఖరి రోజు జరిగిన జావెలిన్ త్రోలో నవ్‌దీప్ సింగ్ స్వర్ణంతో గర్జించాడు. దాంతో, భారత్ పతకాల సంఖ్య 29కి చేరింది. విశ్వ క్రీడల రెండో రోజు షూటర్ అవనీ లేఖరా స్వర్ణంతో పతకాల ఖాతా తెరిచింది. అవనితో పాటు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఫైనల్ చేరిన మోనా అగర్వాల్ కంచు మోత మోగించింది. అక్కడితో మొదలు భారత క్రీడాకారుల పతకాల వేట కొనసాగించారు.

ప్రీతి డబుల్ ధమాకా

అథ్లెటిక్స్‌లో ప్రీతి పాల్ చిరుతను తలపిస్తూ.. 100 మీటర్లు, 200 మీటర్ల పోటీల్లో కాంస్యంతో చరిత్ర సృష్టించింది. షూటర్ మనీష్ నర్వాల్ రజతం కొల్లగొట్టాడు. తెలంగాణ అమ్మాయి దీప్తీ జీవాంజీ 400 మీటర్ల పరుగులో కంచు మోత మోగించింది. ఆర్చరీ, జావెలిన్ త్రో, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, క్లబ్ త్రో, జూడో, బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు పతకాలతో యావత్ భారతావనిని సంబురాల్లో ముంచెత్తారు.

మఖ్తల్ నుంచి బాడీ బిల్డింగ్‌లో సత్తా చాటాలి

గోల్డ్ జిమ్, ఫిట్ నెస్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి

మక్తల్ సెప్టెంబర్ 10 (జనంసాక్షి)

మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతిభా వంతులకు కొదువ లేదని, రాబోయే రోజుల్లో బాడీ బిల్డింగ్ లో సైతం మఖ్తల్ నుంచి అనేకమంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. సంగంబండ రోడ్ లో సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్డ్ జిమ్, ఫిట్ నెస్ సెంటర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం జిమ్ లోని పలు ఎక్సైజ్ సాధనాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైనందిన జీవితంలో వ్యాయామం తప్పనిసరి అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుతామని అన్నారు. మక్తల్ ప్రాంతం నుంచి బాడీ బిల్డింగ్ లో సైతం యువకులు ఆసక్తి చూపిస్తున్నారని, త్వరలోనే వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జుబేర్, శంషుద్దీన్ ,అన్వర్ హుస్సేన్,శాలం, కావలి రాజేందర్, చెన్నయ్య గౌడ్, గోవర్ధన్, సయ్యద్ వసీం, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడలే..అయినా ఆట సాగలే..?

ఏకైక టెస్టు ఆడేందుకు భారత్‌కు వచ్చిన న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్ జట్లకు నిరీక్షణ తప్పడం లేదు. తొలిరోజు మాదిరిగానే రెండో రోజు కూడా ఆట సాగలేదు. అలాగనీ చినుకులు పడి మ్యాచ్ ఆగిపోలేదు. కానీ, గ్రేటర్ నోయిడాలోని స్టేడియంలో ఔట్ ఫీల్డ్ పూర్తిగా సిద్ధమవ్వలేదు. ఇంకా అక్కడక్కడ తడిగానే ఉండడంతో వరుసగా రెండో రోజు కూడా టాస్ వేయకుండానే అంపైర్లు ఆటను రద్దు చేశారు. దాంతో, మూడు రోజుల మ్యాచ్‌లో తాడేపేడో తేల్చుకోనున్నాయి. 'సోమవారంతో పోల్చితే మంగళవారం ఔట్‌ఫీల్డ్ కాస్త మెరుగ్గానే ఉంది. కానీ, ఆటకు అనుకూలంగా ఉన్నట్టు అంపైర్లు భావించలేదు. దాంతో, వరసగా రెండో రోజు కూడా రద్దు చేయాల్సి వచ్చింది. బుధవారం అయినా ఆట సాగుతుందని ఆశిస్తున్నా' అని ఫర్వీజ్ మహరూఫ్ వెల్లడించాడు. నాలుగైదు రోజుల క్రితం నోయిడాలో భారీ వర్షాలు పడ్డాయి. దాంతో, స్టేడియం మొత్తం తడిసిముద్దైంది. ఔట్ ఫీల్డ్ పూర్తిగా నీళ్లతో నిండిపోయింది. సెప్టెంబర్ 8, ఆదివారం నుంచే గ్రౌండ్ సిబ్బంది నీటిని తోడేసే పని చేపట్టారు. అందువల్ల షెడ్యూల్ ప్రకారం సోమవారం మ్యాజ్ జరగాలి. వాన లేకపోవడంతో ఆలస్యంగానైనా మ్యాచ్ సాగుతుందని న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్ ఆటగాళ్లు అనుకున్నారు. కానీ, ఔట్‌ఫీల్డ్‌ను

ఆరబెట్టేందుకు మైదాన సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో, అంపైర్లు టాస్ వేయకుండానే తొలి రోజు ఆటను రద్దు చేశారు. ఇక రెండో రోజూ అదే పరిస్థితి. ఔట్ ఫీల్డ్‌ను సిద్ధం చేసేందుకు సిబ్బంది సూపర్ సాపర్స్, టేబుల్ ఫ్యాన్లు ఉపయోగించినా లాభం లేకపోయింది.

బీసీసీఐ పచ్చజెండా

తాలిబాన్ల రాజ్యం ఏర్పడ్డాక అఫ్గనిస్థాన్‌లో క్రికెట్‌కు ప్రోత్సాహం కరువైంది. అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహణకు అనువైన స్టేడియాలు అఫ్గన్‌లో లేవు. అందుకనే న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగాల్సిన ఏకైక టెస్టు కోసం అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు.. బీసీసీఐని ఆశ్రయించింది. అందుకు బీసీసీఐ పచ్చజెండా ఊపింది. దాంతో, కివీస్, అఫ్గన్ జట్లు టెస్టు సమరం కోసం గ్రేటర్ నోయిడా చేరుకున్నాయి.

పెండింగ్ పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

శివ్వంపేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):

ఉపాధ్యాయులకు పెండింగ్ డిఏలను విడుదల చేసి, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిలు సాయిబాబా, సురేష్ రెడ్డి, సుదర్శన్‌లు పేర్కొన్నారు. టీపీటీఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం ఆ ఉపాధ్యాయ సంఘం నాయకులు మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను ఉపాధ్యాయులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు ఎస్. సాయిబాబా ఎస్ఆర్. సురేష్ రెడ్డి, కే. సుదర్శన్‌లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీ తోపాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ అలాగే యూఆర్ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరినీ రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ఎస్. నారాయణ్ గౌడ్, వరగంటీ సంతోష్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన బొజ్జ అమరేందర్ రెడ్డి

అచ్చంపేట సెప్టెంబర్ 10 (జనంసాక్షి):

టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులో టీపీసీసీ ఎన్నారై సెల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బొజ్జ అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ప్రైవేట్ ఆస్పత్రి లలో బయో వేస్ట్ మేనేజ్మెంట్ పాటించాలి
- అన్ని ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ సిస్టంలు ఏర్పాటు చేయాలి
- రెండు ఆసుపత్రులు సిజ్
- జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 10(జనంసాక్షి)

ప్రైవేట్ ఆస్పత్రులు వాటిలో అందించే సేవలు వాటికి తీసుకుంటున్న చార్జీల వివరాలను రిసెప్షన్లో పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి ఆసుపత్రికి ఒకే వచ్చే రోగులకు కనిపించేలా ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి అన్నారు. బుధవారం ఆమె సంగారెడ్డిలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న కొన్ని ల్యాబ్‌లను సీజ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిన, ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి హెచ్చరించారు. సంగారెడ్డి చౌరస్తాలో గల చరిత హాస్పిటల్ సందర్శించగా హాస్పిటల్ లో సరైన పరిశుభ్రత పాటించకపోవడం, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సరిగా మెయింటైన్ చేయకపోవడం వల్ల, ఆసుపత్రిలో సరైన ఫైర్ సేఫ్టీ సిస్టం లేకపోవడం, ల్యాబ్ లో రికార్డ్స్ సరిగా మెయింటెన్ చేయకపోవడం కారణంగా ల్యాబ్ ను సీజ్ చేసి వారికి నోటీసు ఇచ్చారు.జిల్లాలోని అన్ని ఆసుపత్రులకు, ల్యాబ్ నిర్వాహకులు తమ సంస్థలలో పేషెంట్లకు ఇస్తున్న సర్వీసులు మరియు వాటికి తీసుకుంటున్న చార్జీలు రిసెప్షన్లో ప్రదర్శించాలని ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్ల వివరములు వారి చార్జీలు ప్రదర్శించాలని, లేకపోతే అట్టి ప్రైవేటు ఆసుపత్రులపై, ల్యాబ్‌లపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డిఎంఅండ్ హెచ్ ఓ గాయత్రీ దేవి హెచ్చరించారు.అలాగే బైపాస్ రోడ్లోని శిశు రక్ష హాస్పిటల్‌లో తనిఖీలు నిర్వహించగాశిశు రక్ష హాస్పిటల్ వారు తమ దగ్గర పనిచేయుచున్నడాక్టర్ల వివరాలు, పేషెంట్ల వద్ద వసూలు చేస్తున్న ధరల పట్టికను రిసెప్షన్ వద్ద ప్రదర్శించడం లేదని అలాగే ల్యాబ్‌లో రాపిడ్ కార్డ్ టెస్ట్‌లో డెంగ్యూ జ్వరం పాజిటివ్ వచ్చినా అది నిర్ధారణ చేయకుండా సెకండ్ శాంపిల్ ఎలిసా టెస్ట్ కు తెలంగాణ డయాగ్నస్టిక్స్‌కు కానీ ఏదైనా పెద్ద డయాగ్నస్టిక్స్‌కు పంపించి అక్కడ ఎలిసా టెస్ట్‌లో పాజిటివ్ వచ్చినప్పుడు డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ చేయాలి కానీ వారు రెండోసారి శాంపుల్ ఎలిసా టెస్ట్‌కు పంపియకుండా డెంగ్యూ పాజిటివ్ అని నిర్ధారణ చేసి పేషంట్లకు భయభ్రాంతులకు గురి చేయుచున్న కారణంగా హాస్పిటల్‌లోని ల్యాబ్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం

జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 10(జనం సాక్షి):

డిజిటల్ యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం నెలకుంటుందని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వ్యవసాయ శాఖ కార్యాలయంలోడిజిటల్ యాప్ మరియు డిజిటల్ లైబ్రరీ ,డిజిటల్ వ్యవసాయ కోర్సులను క్యాబి బయో ప్రొటెక్షన్ పోర్టల్ మరియు ప్లాంట్ వైస్ ప్లస్నాలెడ్జ్ బ్యాంక్, క్రాప్ స్ప్రేయర్ వంటి యాప్ లు సంబంధించిన పోస్టర్లను జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితుల్లో వ్యవసాయంలో ఆధునికత సాంకేతికత అందిపుచ్చుకున్నప్పుడే వ్యవసాయ రంగంలో అధిక లాభాలు సాధించవచ్చని ఆధునిక సాంకేతిక వల్ల రైతు శ్రమ సమయం ఆదావుతుందని తక్కువ సమయంలో తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడిన సాధిస్తూ ఎక్కువ ఆదాయం పొందుతూ రైతు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి డిజిటల్ యాప్ మరియు డిజిటల్ లైబ్రరీ ,డిజిటల్ వ్యవసాయ కోర్సులను క్యాబి బయో ప్రొటెక్షన్ పోర్టల్ మరియు ప్లాంట్ వైస్ ప్లస్ నాలెడ్జ్ బ్యాంక్, క్రాప్ స్ప్రేయర్ వంటి యాప్ లు వ్యవసాయ రంగంలోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా యువ రైతులు విద్యావంతులైన రైతులు ఉపయోగించుకున్నట్లయితే వ్యవసాయ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు రాజ్ నారాయణ సోమలింగారెడ్డి హర్షతో పాటుగా దేశి కోఆర్డినేటర్ శ్రీ అమరేష్ కుమార్ మరియు సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ దక్షిణాసియా కోఆర్డినేటర్ మధు మంజరి పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
11 సెప్టెంబర్ 2024

కరీంనగర్ నుండి హసన్‌పర్తి కొత్త రైల్వే లేన్‌కు అనుమతి ఇవ్వండి

- ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయండి
- జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ఆగేలా ఆదేశించండి
- రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) : కరీంనగర్ నుండి హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్ నుండి వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగుపర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజప్తి చేశారు.

పూర్తి స్థాయి సోలరైజ్డ్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలనుసారం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేసేందుకు ప్రక్రియ మొదలైంది. ఈ క్రమంలో మంగళవారం, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, బి.సంతోష్ ఐఏఎస్, రెడ్కో వీసీ అండ్ ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కమెర్షియల్, కే.రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటిస్తూ పలువురు గ్రామస్తులతో, రైతులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ పైలట్ ప్రాజెక్ట్ వివరాలు తెలియజేశారు. గ్రామంలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగ దారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కాటగిరీల తో కలుపుకుని మొత్తం 1451 వినియోగదారులు వున్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు మంగళవారం నుండి గ్రామంలో ఇంటింటి సర్వే మొదలుపెట్టడం జరిగింది. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్, తదుపరి ప్రక్రియ జరగనుంది.

అధికారికంగా విలీనోత్సవం జరపాలి

- రేవంత్ సర్కార్‌రు నారాయణ హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా జరపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. విమోచనోత్సవాన్ని నిర్వహించడంలో భయమెందుకని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీకి భయపడి గత ప్రభుత్వం విలీన దినోత్సవం జరపలేదన్నారు. ఈ పరంపరను బ్రేక్ చేసి, సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విలీన దినోత్సవం అధికారికంగా జరపాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వరదల వల్ల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు ఎలాగో ఉంది వారికి కేంద్రం జాతీయ విపత్తుగా పేర్కొని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేనప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు విడుదల చేయాలన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే వ్యవహారంపై న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు విచారణ జరపాలన్నారు. వారి వెనుక ఎవరున్నారని దానిపై విచారణ చేపట్టాలని అన్నారు. అలాగే సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వామపక్ష ఉద్యమానికి ఆయన ఒక సింబల్అ న్నారు. సీతారం ఏచూరి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు నారాయణ పేర్కొన్నారు.

13న ఎర్త్ టు స్పేస్ కాల్

- మాట్లాడనున్న సునీతా విలియమ్స్

వాషింగ్టన్, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక భూమిని చేరిన అనంతరం నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ , బుచ్ విల్‌మోర్ మొదటిసారిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడ నున్నారు. కాగా స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌లో సమస్య తలెత్తడంతో వారు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 13న ఎర్త్ టు స్పేస్ కాల్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ మాట్లాడనున్నట్లు నాసా వర్గాలు వెల్లడించాయి. వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని, ఇందు కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో న్యూస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వ్యోమగాములు ప్రజలతో పంచుకుంటారని నాసా అధికారులు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న ప్రయోగశాలలో వారు చేస్తున్న శాస్త్రీయ పరిశోధనల గురించి వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా ఈ ఏడాది జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ ఈ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో జూన్ 5వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సంగతి తెలిసిందే. జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సిఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలోని థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీనిని సరిచేసే క్రమంలోనే వ్యోమగాముల తిరుగు ప్రయాణం ఆలస్యమవుతూ వచ్చింది. సాంకేతిక సమస్యను పరిష్కరించిన బోయింగ్.. వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్‌లైనర్ సురక్షితమే అని చెప్పింది. కానీ, నాసా అందుకు అంగీకరించలేదు. దీంతో స్టార్‌లైనర్ న్యూ మెక్సికోలోని వైట్ శాండ్స్ స్పేస్ హార్బర్‌లో సురక్షితంగా కిందకు దిగింది.

సకలజనుల సర్వే ఏమయ్యింది?

- కెసిఆర్‌ను నిలదీసిన విహెచ్

హైదరాబాద్, సెప్టెంబర్10 (జనంసాక్షి) : కేసీఆర్ ప్రభుత్వం సకలజనుల సర్వే చేసింది..కానీ ఇప్పటివరకు ఆ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రశ్నించారు. సకలజనుల రిపోర్ట్ ఎక్కడకి పోయిందని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను నిలదీశారు. మంగళవారం గాంధీభవన్‌లో వి.హనుమంతరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీసీ కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వి.హనుమంతరావు కోరారు. మూడు నెలల లోపుల కులగణన రిపోర్ట్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన బిల్లుని తెలంగాణ అసెంబ్లీలో పెట్టారని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి.. బీసీ కులగణన చేయాలని చెప్పారని వి.హనుమంతరావు అన్నారు. సకలజనుల రిపోర్ట్‌ని కేసీఆర్ తెలంగాణ ఛీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. సకలజనుల రిపోర్ట్ ఇస్తే బీసీ కులగణనకి ఊయోగ పడుతుందని అన్నారు. బీసీ కమిషన్ కూడా రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. 90శాతం ఉన్న ప్రజలకి అన్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 150 కోట్లు విడుదల చేస్తే రెండు నెలల్లోనే బీసీ కులగణన రిపోర్ట్ వస్తుందని వి.హనుమంతరావు స్పష్టం చేశారు. ఊష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే సకలజనుల రిపోర్ట్ బయట పెట్టాలని అడిగారు. బీసీ కులగణన పూర్తి అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

తండ్రికి కూతురు అంతిమ సంస్కారాలు

వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 10 (జనం సాక్షి) : ప్రతి తల్లిదండ్రులు తమ అంతిమ సంస్కారాలు చేసేందుకు కొడుకు ఉండాలని కోరుకుంటారు. కొడుకు తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని భావిస్తారు. కానీ, కొడుకులు లేని తల్లిదండ్రులకు కూతుర్లే కొడుకుల్లా మారి సేవలు చేస్తుంటారు. చివరకు ఆ కన్నవారు కన్నుమూస్తే అంతిమ సంస్కారాలు కూడా ఆ ఆడబిడ్డలే చేస్తుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఎల్కతుర్తి మండలంలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్, పద్మ భార్యాభర్తలు. వీరికి హారిక, అక్షయ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హారికకు వివాహం జరిగింది. అక్షయ తల్లిదండ్రులతో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. పది రోజుల క్రితం అశోక్ కు గుండెపోటు రావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అశోక్ అంతిమ సంస్కారాలు చింతలపల్లి లో మంగళవారం జరిగాయి. అశోక్ కు కుమారులు లేకపోవడంతో పెద్ద కూతురు హారిక కుండపట్టి, తండ్రి కి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. అశోక్ అకాల మరణంతో చింతలపల్లి విలేజ్ శోకసంద్రంలో మునిగింది. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందడం ఆ గ్రామస్తుల ను కలచివేసింది. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో స్నేహితులు, తోటి జర్నలిస్టులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

- వర్ధంతి సందర్భంగా కెసిఆర్ నివాళి

హైదరాబాద్, సెప్టెంబర్10 (జనంసాక్షి) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళు లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

బాసర, సెప్టెంబర్ 10 (జనంసాక్షి) : బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 3వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 12వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆలయ కార్యాల యంలో వివిధ విభాగాలలో పనిచేసే అదికారులు పాల్గొని భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చిం చారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయిం చారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు, అక్షరా భ్యాసా లకు లోటు లేకుండా అన్ని ఏర్పా ట్లు చేస్తున్నామని ఇవో తెలిపారు.

సుపరిపాలన పోయి.. బుల్‌డోజర్ పాలన వస్తోంది

- బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న
- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్10 (జనంసాక్షి) : బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల జీవితాలతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు.నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాలనుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమొచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎప్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ ముగించారు.

టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

- కరీంనగర్ సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియామిస్తూ... ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తర్వులను జారీ చేయడం పట్ల కరీంనగర్ సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించి రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా, టిపిసిసి అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా, టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్ఠానం టిపిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం వెల్లువిరుస్తోందనీ కరీంనగర్ సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నియామకం జరిపిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి ఆగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, సిఎం రేవంత్ రెడ్డి లకు సుడా చైర్మన్, కరీంనగర్ నగర అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్, విజయరమణారావు, వక్ బోర్డ్ చైర్మన్ అమ్తుల్లా హుస్సేన్, అన్నయ్య గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370